విలేకరులు కావలెను
'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో
ఆంధ్ర ప్రదేశ్ మరియు
తెలంగాణ రాష్ట్రాలలో
అన్ని జిల్లాలకు, మండలాలకు
నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు,
మండల విలేకరులు కావలెను.
98498 39560



Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight


# వజ్రభారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ :
పమ్మి ఏడుకొండలు


సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక








సంపుటి : 5 | సంచిక : 96 | ఎడిటర్ : పి.ఏడుకొండలు | వెల : 2 రూపాయిలు | తేదీ: ఆదివారం 5-4-2026 | పేజీలు : 10 | E-mail:vajrabharathi@gmail.com

## చంద్రబాబు అమరావతి దోపిడీ ప్రతిపాదన..!

- గ్రోత్ ఇంజన్‌గా మచిలీపట్నం పోర్టు నిర్మాణం చేపట్టాం
- దాని కొనసాగింపే మావిగన్ ప్రతిపాదన
- అప్పుల భారం లేని గ్రోత్ ఇంజిన్‌గా అభివృద్ధి
- చంద్రబాబు అవినీతి కోసం మంచి గ్రోత్ కారిడార్‌ను విస్మరిస్తున్నారు



## అందుకోసం నేను అసెంబ్లీ నక్సలైట్‌గా మారుతా

- కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- డంపింగ్ యార్డ్‌పై తీవ్ర వ్యతిరేకత
- కేసులు, విచారణలపై ప్రభుత్వాన్ని టార్గెట్
- ప్రజా పోరాటానికి 'అసెంబ్లీ నక్సలైట్' హెచ్చరిక

# వేగం మరింత పెరగాలి...
# ఐకానిక్ ముద్ర కనిపించాలి..

- లక్ష్యాల మేరకు రాజధాని పనులు పూర్తి చేయాలి..
- నిర్మాణ సంస్థలు కడుతోంది కేవలం బిల్డింగులు కాదు... రాజధాని..
- రాజధాని పనులకు గ్రీన్ ఛానెల్ ద్వారా ఇసుక, గ్రావెల్..
- ప్రభుత్వ శాఖలు, అధికారులు సమన్వయంతో జాప్యం లేకుండా చూడాలి..
- అమరావతి రాజధాని పనులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు..
- రాజధానిలో అగ్నిప్రమాదాలపై సీఎం అసంతృప్తి...

అమరావతి రాజధాని నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తి చేసి ప్రధానితో ప్రారంభోత్సవం చేస్తామని.. ఈ మేరకు పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు అధికారులు కూడా పనుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రాజధాని నిర్మాణ పనులను ఓ కాంట్రాక్ట్ వర్క్ అన్నట్టుగా భావించవద్దని.. చరిత్రలో భాగస్వాములు అవుతున్నట్టుగా భావించాలన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన వివిధ కాంట్రాక్టు సంస్థలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో



మిగతా 2లో



## మోడీ ఇప్పుడు ట్రంప్ నియంత్రణలో ఉన్నారు..

కేరళ ప్రచారంలో రాహుల్ గాంధీ విసుర్లు

ఎన్నికల తర్వాత వామపక్షాలు మనుగడ సాగించలేవు

కేరళ ప్రచారంలో రాహుల్ గాంధీ విసుర్లు



## 48 గంటల తర్వాత విధ్వంసమే..

హోర్ముజ్ తెరవకుంటే దాడులు చేస్తాం..

ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చిన ట్రంప్..ం

మిడిల్ ఈస్ట్‌లో పరిణామాలు రోజురోజుకు ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఫిబ్రవరి 28న ఇజ్రాయిల్, అమెరికా ఇరాన్‌పై దాడులు నిర్వహించాయి. అప్పటి నుంచి ఈ ప్రాంతంలో తీవ్ర యుద్ధం జరుగుతోంది. రెండు పక్షాలు కూడా తగ్గడం లేదు. ఇరాన్ ప్రతీకారంగా ఇజ్రాయిల్, గల్ఫ్ దేశాలపై దాడులు చేస్తోంది.



## హోర్ముజ్ దాటిని 7వ ఎల్పీజీ ట్యాంకర్..

భారత్‌కు మరో గుడ్ న్యూస్. హోర్ముజ్ జలసంధి దాటి, భారత్‌కు 7వ ఎల్పీజీ ట్యాంకర్ గ్రీన్ సాన్వీ వస్తోంది. దీనిపై ఇరాన్ ప్రత్యేక సందేశాన్ని పంచించింది. ముంబైలోని ఇరాన్ కాన్సులేట్.. "మన ఉమ్మడి చరిత్రలో భారతదేశానికి, ముఖ్యంగా గుజరాత్‌కు విశిష్ట స్థానం ఉంది" అని పేర్కొంది. ఎల్పీజీ ట్యాంకర్ భారత్‌కు రావడాన్ని భారత దౌత్య విజయానికి నిదర్శనమని గుజరాత్ డిప్యూటీ సీఎం హర్ష్ సంఘవి పోస్టుకు ఇరాన్ కాన్సులేట్ స్పందించి ఇలా ట్వీట్ చేసింది.

# 'బాసర'కు రూ. 225 కోట్లు

### జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

### శాస్త్రాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలి

### ప్రధాన ఆలయాల్లో టీటీడీ తరహా నిబంధనలు అమలు చేయాలి



హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో తిరుమల తిరుపతి దేవస్థానాల తరహాలో నియమ నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ఎలాంటి ప్రదర్శనలు లేకుండా కేవలం ఆధ్యాత్మికతకు పెద్ద పీట వేయాలని స్పష్టం చేశారు. రూ. 225 కోట్లతో బాసర దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధికి సంబంధించి శనివారం ఆయన తన నివాసంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీఎస్ రామకృష్ణారావు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ.225 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు తెలియజేశారు. మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించిన సీఎం పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకొని భక్తుల విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ.. బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం సూచించారు.



## కేరళలో ఎల్‌డీఎఫ్ ఇక ఇంటికే..

- వామపక్ష ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది
- ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల మధ్య రహస్య స్నేహం
- ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజం

తిరువనంతపురం: కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి కౌంట్‌డౌన్ మొదలైందని తేల్చిచెప్పారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తంచేశారు. శనివారం కేరళ రాష్ట్రం పథనంతిట్ట జిల్లాలోని తిరువల్లలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. రాష్ట్రంలో వామపక్షాల పాలనకు వీడ్కోలు చెప్పాల్సిన సమయం వచ్చేసిందన్నారు. ఎల్‌డీఎఫ్‌ను ఓడించడమే ధ్యేయంగా బీజేపీ కార్యకర్తలు శ్రమిస్తున్నారని చెప్పారు. ఈశాన్యంలోని ఏడు రాష్ట్రాలకు గాను ఆరు రాష్ట్రాలతోపాటు గోవాలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో అద్భుతంగా అభివృద్ధి చేశామని తెలిపారు. అదే తరహాలో కేరళలోనూ అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రకటించారు. కేరళలో ప్రగతికి ఎన్నెన్నో అవకాశాలు ఉన్నప్పటికీ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకంజలోనే ఉండిపోయిందని ప్రధానమంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవన్నారు.

# హోర్ముజ్ దాటిని 7వ ఎల్పీజీ ట్యాంకర్..

(మొదటి పేజీ తరువాయి)

"మన ఉమ్మడి చరిత్రలో భారతదేశానికి, ప్రత్యేకించి గుజరాత్‌కు ప్రత్యేక స్థానం ఉంది. శతాబ్ధాల క్రితం మన దేశ ప్రజల్ని ఆప్యాయంగా స్వాగతించింది" అని గుజరాత్ కాన్సులేట్ జనరల్ పేర్కొంది. ఈ ట్వీట్ సింధూలోయ, ఇరాన్ నాగరికతలను ఉద్దేశించి ఇరాన్ ట్వీట్ చేసినట్లుంది. ఆ సమయంలో గుజరాత్‌లోని లోథాల్ ఓడరేవు ద్వారా అప్పటి పర్షియా(ఇరాన్) వ్యాపారం, వాణిజ్యం నిర్వహించేంది. "ఈ శాశ్వత నాగరిక బంధం ఆధారంగా స్నేహ, సహకార సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నాము" అని ఇరాన్ తెలిపింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడుల తర్వాత కీలక నౌకామార్గమైన "హోర్ముజ్ జలసంధి"ని ఇరాన్ మూసేసింది. అయితే, భారత్, చైనా లాంటి మిత్రదేశాలకు మాత్రం ఈ మార్గం ఓపెన్ చేసి ఉంటుందని ఇరాన్ ప్రకటించింది. తాజాగా 46 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీతో "గ్రీన్ సాన్వీ" భారత్‌కు వస్తోంది. ఇప్పటి వరకు హోర్ముజ్ జలసంధిని 7 ఎల్పీజీ నౌకలు దాటాయి. సుమారు 17 భారతీయ నౌకలు ఇంకా చిక్కుకుపోయాయి.

# 'బాసర'కు రూ. 225 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. ఆలయ ప్రాంగణం భవిష్యత్‌లో భారీ వృక్షాలతో అలరారేలా అవసరమైన మొక్కలను నాటాలని సూచించారు. ఆలయం సమీపంలో హెల్త్ సెంటర్ నిర్మించాలని, పుష్కరాలు, ఇతర ఉత్సవాల రోజుల్లో అక్కడ తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది ఉండి భక్తులకు సేవలు అందించేందుకు అనువుగా దానిని నిర్మించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కాగా, ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ ప్రాంగణానికి బయటే నిలిచిపోవాలని, ఆలయ ప్రాంగణంలోకి కేవలం ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ద్వారానే చేరుకునేలా చూడాలని సీఎం చెప్పారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధి పనుల సమయంలో ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం కలగకుండా జాగ్రత్త పడాలని సీఎం చెప్పారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీపడితే ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ఇప్పుడు ట్రంప్ నియంత్రణలో ఉన్నారు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోడీ పూర్తిగా డొనాల్డ్ ట్రంప్ నియంత్రణలో ఉన్నారని ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విమర్శించారు. కేరళలో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం నిర్వహిచారు. ఈ సందర్భంగా మోడీ సర్కార్‌పై ధ్వజమెత్తారు. అత్యంత అవమానకరమైన విషయం ఏమిటంటే.. మోడీ.. డొనాల్డ్ ట్రంప్‌ను 'సర్' అని పిలవడం అన్నారు. మోడీ ఇంకా బ్రిటిష్ కాలంలో ఉన్నానని అనుకుంటున్నారని ఎద్దేశా చేశారు. ప్రధాని మోడీ.. ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ఎలా నియంత్రిస్తున్నారో.. డొనాల్డ్ ట్రంప్ కూడా ప్రధాని మోడీని అలాగే నియంత్రిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇక ఎన్నికల తర్వాత వామపక్షాలు మనుగడ సాగించలేవని.. ఎల్‌డిఎఫ్‌పై రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికారం కోసం బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లతో కుమ్మక్కైనందున.. కేరళలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) తన వామపక్ష భావజాలాన్ని కోల్పోయిందన్నారు. ఎన్నికల తర్వాత అందులో ఏమీ మిగలదని ఆరోపించారు. సూత్రాల విషయంలో రాజీ పడుతున్నందుకు ఎల్‌డీఎఫ్‌ను రాహుల్ గాంధీ విమర్శించారు. ఎల్‌డీఎఫ్ చాలా సంవత్సరాలుగా మన ప్రత్యర్థి అని.. మనం వారితో పోరాడినట్లు గుర్తుచేశారు. ఇకపైనా కూడా పోరాడుతూనే ఉంటామన్నారు. కానీ చాలా సంవత్సరాలుగా వారు మనం అంగీకరించని కొన్ని ఆలోచనల కోసం నిలబడ్డారని.. ఆ ఆలోచనల ఆధారంగానే వారిని వ్యతిరేకించినట్లు తెలిపారు. కేరళలోని మతతత్వ ప్రభుత్వాన్ని ఒక చీకటి శక్తి ప్రభావితం చేస్తోందని.. అది రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ప్రజలపై దాడి చేస్తోందని పేర్కొన్నారు.

# 48 గంటల తర్వాత విధ్వంసమే..

(మొదటి పేజీ తరువాయి)



ఇదిలా ఉంటే, చమురు రవాణాకు అత్యంత కీలకంగా ఉన్న హోర్ముజ్ జలసంధిని ఇరాన్ తన ఆధీనంలోకి తీసుకోవడం ఇప్పుడు ప్రపంచాన్ని చమురు సంక్షోభంలోకి నెట్టింది. ఇదిలా ఉంటే, డొనాల్డ్ ట్రంప్ హోర్ముజ్‌పై ఇరాన్‌కు ఇచ్చిన డెడ్‌లైన్ మరో 48 గంటలతో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడి నుంచి తీవ్ర వ్యాఖ్యలు వచ్చాయి. తన సోషల్ మీడియా పోస్ట్‌లో.. " ఒప్పందానికి అంగీకరించి, హోర్ముజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్‌కు ఇప్పటికే సమయం ఇచ్చాము, కానీ ఇప్పుడు కేవలం 48 గంటలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ గడువు దాటితే, అమెరికా ఇరాన్‌పై తీవ్రమైన దెబ్బ కొడుతుంది. గ్లోరీ టూ గాడ్." అని రాశారు. మార్చి 26న హోర్ముజ్ జలసంధిని ఓపెన్ చేసి, ఒక ఒప్పందానికి రావాలని ట్రంప్ 10 రోజుల డెడ్ లైన్ విధించారు. ఇప్పుడు దీనికి మరో రెండు రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ రెండు రోజుల తర్వాత అమెరికా ఎలాంటి దాడులకు దిగుతుందనే ఉత్కంఠ నెలకొంది.

# వేగం మరింత పెరగాలి... ఐకానిక్ ముద్ర కనిపించాలి..

(మొదటి పేజీ తరువాయి)

రూ.57,821 కోట్ల విలువైన పనులు ఉండగాడ వాటిలో రూ. 50, 943 కోట్ల పనులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు.హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మౌళిక సదుపాయలతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణ పనుల పురోగతిని సీఎం సమీక్షించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో మొత్తంగా 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారని అధికారులు తెలిపారు. అలాగే ఏ నిర్మాణ సంస్థ ఎంత మేర పనులు చేసింది.. లక్ష్యాన్ని ఎంత మేరకు చేరుకున్నారనే విషయంలో పనుల వారీగా సీఎం చర్చించారు. పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరు పట్ల సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నిర్మాణ పనులకు అవసరమైన మ్యాన్ పవర్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని కాంట్రాక్టర్లు సీఎం దృష్టికి తెచ్చారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా చాలా మంది కార్మికులు వెళ్లారని నిర్మాణ సంస్థ ప్రతినిధులు చెప్పారు. స్థానికంగా నైపుణ్యమున్న మ్యాన్ పవర్ ఎంత వరకు అందుబాటులో ఉంటుందో చూసి వినియోగించుకోవాలని సీఎం సూచించారు. రాజధాని పనుల్లో ఎంత మెషినరీని వినియోగిస్తున్నారనే అంశం పైనా సీఎం ఆరా తీశారు. రాజధాని పనుల్లో 5,580 మెషినరీ అవసరముండగాడ ప్రస్తుతం 3767 మెషనరీ ఉందని అధికారులు వివరించారు. ఇవి కాకుండా హాట్ మిక్స్ 16, వెట్ మిక్స్ మెషిన్లు 36, ఆర్ఎంసీ మిషన్లు 34 ఉన్నాయని తెలిపారు.

అయితే, వారం, నెల వారీగా టార్గెట్‌లు పెట్టుకుని రాజధాని పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులనుడ నిర్దేశించుకున్న టార్గెట్లను విశ్లేషిస్తేడ వారానికి రూ. 941 కోట్ల విలువైన పనులు పూర్తి కావాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే వర్షా కాలంలో పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉంది కాబట్టి.. ఆలోగానే చేపట్టాల్సిన పనులను జాప్యం లేకుండా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఎక్కువ ప్రాజెక్టులను చేపడుతున్న నిర్మాణ సంస్థలు మరింతగా దృష్టిని కేంద్రీకరించి పనులు చేయాలన్నారు. రాజధాని నిర్మాణానికి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూడ"రాజధాని నిర్మాణమనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దుడ ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములు అవుతున్నట్టే.. నిర్మాణ సంస్థలుగా ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు. కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపాలి. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలిడ కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్టను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే.. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ ఇంకా పెంచుకోవాల్సిన అవసరం ఉందిడ ప్రతీ నిర్మాణం సకాలంలో పూర్తి చేసి ప్రారంభించుకోవాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు. సమీక్ష సందర్భంగా ఇటీవల రాజధాని ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదాల ఘటన ప్రస్తావనకు వచ్చింది. నిర్మాణ సామాగ్రికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత కాంట్రాక్టు సంస్థలకు లేదా అంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయన్నారు. ఘటన జరిగిన తర్వాత కాంట్రాక్టు సంస్థలు కానీడ అధికారులు కానీ తగిన రీతిలో స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతీ అంశాన్ని వక్రీకరించేలా కొందరు రాజకీయం చేస్తున్నారనిడ ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. జరగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాలని ఆదేశించారు. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నాడ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేందుకు.. బురద జల్లేందుకు, కుట్రలు పన్నేందుకు కొందరు సిద్దంగా ఉన్నారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఆయా నిర్మాణ సంస్థలు కూడా ప్రాజెక్టు మేనేజర్లుగా సమర్థులను నియమించుకోవాలని సూచించారు. సరైన వాళ్లని నియమించుకోకుంటేడ ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందని.. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తాను అనుమతించనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాజధాని పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక, గ్రావెల్ కొరత కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం జరిగే పరిస్థితి రాకూడదని సీఎం స్పష్టం చేశారు.

# చంద్రబాబు అమరావతి దోపిడీ ప్రతిపాదన..!

అమరావతి: రాష్ట్ర రాజధాని విషయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన మావిగన్ కాన్సెప్ట్ మంచి ప్రతిపాదన అని, సీఎం చంద్రబాబు చెప్పే అమరావతి దోచుకోనే ప్రతిపాదన అని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆయన శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రూ.2 లక్షల కోట్ల అప్పుతో అమరావతి కట్టే బదులు, మావిగన్ పేరుతో ప్లాన్‌బీ గురించి జగన్ చెబితే, నిస్సిగ్గుగా ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో తాము మూడు ప్రాంతాల్ని అభివృద్ధి చేస్తామని చెబితే, దాన్ని మూడు ముక్కలాట అంటూ రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్ని అవమానిస్తున్నారని తెలిపారు. ఆయన రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం మీద ఆర్థిక భారం ఉండకూడదన్నది వైఎస్ జగన్ ఉద్దేశం. ప్రజలపై భారం లేని గ్రోత్ ఇంజిన్ కావాలని చెప్పారు. జగన్ ఇప్పుడు చెప్పిన ప్లాన్ బీ కూడా కొత్తదేమీ కాదు. కొన్ని నెలలుగా చెబుతూనే ఉన్నారు. అయితే పెద్దగా చర్చలోకి రాలేదు. ఆ ఉద్దేశంతోనే ఈ కారిడార్‌కు మావిగన్ అని పేరు పెట్టారనుకుంటున్నా. ఇలాంటి పేర్లు దేశంలో అనేక గ్రోత్ కారిడార్లకు ఉన్నాయి. నోయిడా అసలు పేరు.. 'న్యూ ఒఖలా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ'. పేర్లు ముఖ్యం కాదు. వాటి వెనక ఉద్దేశాలు చూడాలి. జగన్ రాయలసీమలో రాజధాని పెట్టమన్నాడా? మచిలీపట్నం విజయవాడ గుంటూరులో పెట్టమంటే చంద్రబాబుకు మంట ఎందుకు? మచిలీపట్నాన్ని గ్రోత్ ఇంజిన్‌గా అభివృద్ధి చేసేందుకు జగన్ పోర్టు నిర్మాణం చేపట్టారు. మావిగన్ ప్లాన్ కూడా దానికి కొనసాగింపే. ఒక మంచి గ్రోత్ కారిడర్‌ను చంద్రబాబు తన అవినీతి కోసం విస్మరిస్తున్నారు. ఈ మూడు నగరాలు కలవడం బాబుకు ఇష్టం లేదు. గతంలో పశ్చిమ బైపాస్‌ను అడ్డుకున్నాడు. తూర్పు బైపాస్ రాకుండా అడ్డుకుంటున్నాడు. మా ప్రభుత్వం వచ్చాక ఈ మూడు సిటీలు బాగా అభివృద్ధి చెందాయి. ఇక్కడ రాజధాని పెడితే చాలా తక్కువ ఖర్చుతో మరింత అభివృద్ధి చెందుతుంది. అప్పుల భారం ఉండదు. జగన్ చేసిన ఈ ఆచరణాత్మక ప్రతిపాదనపై ఈ మూడు నగరాలు సహా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, మేధావులు చర్చిస్తున్నారు. మంచి ప్రతిపాదన అని అంగీకరిస్తున్నారు. మా పార్టీ నాయకులంతా మద్దతు పలుకుతున్నారు. మా పార్టీ నాయకులు వ్యతిరేకించారన్నది దుష్ప్రచారమే. అమరావతికి కులం రంగు పులిమిందీ చంద్రబాబే. రేణుకాచౌదరి పార్లమెంటులో కమ్మరావతి అంటే టీడీపీ నుంచి ఎవరైనా ఖండించారా?.

# కేరళలో ఎల్‌డీఎఫ్ ఇక ఇంటికే..



ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ప్రభుత్వాలు కేరళను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ ఒక్కసారి కూడా అధికారంలోకి రాకపోయినప్పటికీ ఇక్కడి అభివృద్ధికి కేంద్రం నుంచి సహకారం అందిస్తూనే ఉన్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన నిధుల కంటే ఐదు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ విధానాలతో ప్రధానంగా మహిళలే అత్యధికంగా లబ్ధి పొందారని వెల్లడించారు. కేరళలో ప్రగతికి అవినీతి, మతతత్వం అతిపెద్ద అవరోధాలుగా మారాయన్నారు. అవి తొలగిపోవాలంటే ఎల్‌డీఎఫ్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీకి బీటీమ్ అంటూ ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లు సరస్పరం నిందలు వేసుకుంటున్నాయని చెప్పారు. నిజానికి కేరళలో ఎటీమ్ బీజేపీ మాత్రమేనని స్పష్టంచేశారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల మధ్య రహస్య స్నేహం సాగుతోందన్నారు. అవి రెండు ఒకే నాణేనికి బొమ్మా బొరుసుల్లాంటివని విమర్శించారు. అందుకే ఆ రెండు పక్షాలు బీజేపీని టార్గెట్ చేస్తున్నాయని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ఎల్‌డీఎప్, యూడీఎఫ్‌ల అరాచకాలపై దర్యాప్తు జరిపిస్తామని, దోషులను శిక్షిస్తామని ప్రకటించారు. పశ్చిమాసియా యుద్ధంపై కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా నోరు పారేసుకుంటున్నారని ప్రధానమంత్రి ధ్వజమెత్తారు. వారి నోటిదురుసు వల్ల పశ్చిమాసియాలోని భారతీయులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. రాజకీయాలు, ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయని అన్నారు. గల్ఫ్‌లో మన భారతీయుల సంక్షేమం కోసం అన్ని చర్యలూ తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**తిరువనంతపురంలో భారీ రోడ్ షో**

ప్రధాని మోదీ కేరళ రాజధాని తిరువనంతపురంలో శనివారం సాయంత్రం రోడ్ షోలో పాల్గొన్నారు. జనం భారీ ఎత్తున తరలివచ్చారు. వీధులు కిక్కిరిసిపోయాయి. నగరం జనసంద్రాన్ని తలపించింది. మోదీ ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బీజేపీ అభ్యర్థులు పాలుపంచుకున్నారు.

# అందుకోసం నేను అసెంబ్లీ నక్సలైట్‌గా మారుతా



హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ముఖ్యంగా తన నియోజకవర్గ ప్రజల ప్రయోజనాల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ప్రకటిస్తూ, అవసరమైతే తాను 'అసెంబ్లీ నక్సలైట్'గా మారుతానని, అందుకు వెనుకాడబోనని స్పష్టం చేశారు. తన నియోజకవర్గంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. హుజూరాబాద్ ప్రజలు ఏం పాపం చేశారని అక్కడ డంపింగ్ యార్డ్ పెడుతున్నారని ప్రశ్నించిన ఆయన, ఇది కరోనా కంటే అత్యంత ప్రమాదకరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తనపై ఉన్న వ్యక్తిగత కోపంతో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని, కావాలంటే తనను మెట్రో పిల్లర్‌కు ఉరి వేయాలని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తనపై పెడుతున్న కేసులు , విచారణల పేరుతో కాలయాపన చేస్తోందని కౌశిక్ రెడ్డి విమర్శించారు. వచ్చే రెండేళ్ల పాటు తనను కేసులతో ఇబ్బంది పెట్టవచ్చని, కానీ రెండేళ్ల తర్వాత కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని, అప్పుడు ఇప్పుడు తనను వేధిస్తున్న కేసులే పోలీసుల మెడకు చుట్టుకుంటాయని హెచ్చరించారు. తన సొంత ఊరిలో దేవుడికి మొక్కుకోవడానికి వెళ్తున్న తనను అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తాను ఏదైనా తప్పు చేసినట్లు నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. ప్రజా పోరాటంలో భాగంగా అసెంబ్లీ వేదికగా గొంతు వినిపిస్తానని, అందుకు 'అసెంబ్లీ నక్సలైట్'గా మారడానికైనా సిద్ధమని ఆయన పునరుద్ఘాటించారు.

# పాకిస్తాన్‌కు భారీ షాక్.. అప్పు చెల్లించాలని యూఏఈ ఒత్తిడి..

అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధంతో మిడిల్ ఈస్ట్ అట్టుడుకుతోంది. ఇదిలా ఉంటే, ఇదే సమయంలో పాకిస్తాన్‌ను తమ అప్పు తీర్చాల్సిందిగా యునైటెట్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) కోరింది. తమ డబ్బులు తిరిగి చెల్లించాల్సిందిగా ఒత్తిడి తీసుకువస్తోంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ఏప్రిల్‌లో మొత్తం 3.5 బిలియన్ డాలర్ల రుణాన్ని తిరిగి చెల్లించాలని నిర్ణయించుకుంది. ప్రస్తుతం జరుగుతున్న ఇరాన్ యుద్ధ నేపథ్యంలో యూఏఈ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇరాన్ దాడులతో యూఏఈ కూడా ఇబ్బందుల పాలవుతోంది. దుబాయ్, అబుదాబీలపై ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ పరిస్థితుల్లో యూఏఈ తన రుణాన్ని త్వరగా తిరిగి పొందాలని భావిస్తోంది. పాకిస్తాన్ యూఏఈకి ఇవ్వాల్సిన రుణ చెల్లింపులను షెడ్యూల్ చేసింది. ఏప్రిల్ 11న 450 మిలియన్ డాలర్లను, ఏప్రిల్ 17న 2 బిలియన్ డాలర్లను, ఏప్రిల్ 23న 1 బిలియన్ డాలర్లను తిరిగి చెల్లించాలని నిర్ణయించుకుంది.

# వేసవిలో వడదెబ్బలపై అవగాహన





**వెల్దుర్తి ఏప్రిల్ 4 (వజ్రభారతి ):** గోవర్ధనగిరి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వడదెబ్బలపై అవగాహన కార్యక్రమాలు వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా గోవర్ధనగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గోవర్ధనగిరి మండలంలోని గోవర్ధనగిరి గ్రామం మరియు లక్ష్మీనగరం గ్రామాల్లో ప్రజలకు వడదెబ్బలు అధిక ఎండల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు మరియు వాటి నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఎండలో అనవసరంగా బయట తిరగకూడదని, తగినంత నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు తీసుకోవాలని,తేలికపాటి దుస్తులు ధరించాలని, పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే తలనొప్పి, బలహీనత, తల తిరగడం, వాంతులు, అధిక జ్వరం, స్పృహ కోల్పోవడం వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి తరలించి, ద్రవాలు ఇవ్వడంతో పాటు సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు తెలియజేశారు.గోవర్ధనగిరి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలోడా. శ్రీధర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్, పీహెచ్‌సీ గోవర్ధనగిరి,ఏఎన్ఎం,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.లక్ష్మీనగరం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలోడా. నవీన్ కుమార్, ఎంఎల్హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, వడదెబ్బల నుంచి తమను తాము మరియు కుటుంబ సభ్యులను రక్షించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.



## గోద్రెజ్ సంస్థ నుంచి పోలీసులకు బొలెరో వాహనం బహుకరణ

### చింతల పూడి ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేత

**చింతలపూడి (వజ్రభారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 4:** చింతలపూడి శాసనసభ్యుడు సొంగా రోషన్ కుమార్ చేతుల మీదుగా గోద్రెజ్ ఆగ్రో వెట్ సంస్థ పోలీసులకు బొలెరో వాహనం బహుకరించింది. సీతానగరంలోని గోద్రెజ్ ఆగ్రో వెట్ సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల క్రింద చింతలపూడి పోలీస్ స్టేషన్‌కు ఈ వాహనాన్ని ఉచితంగా అందించింది. శనివారం ఏలూరు పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా పోలీస్ అధికారి సమక్షంలో ఎమ్మెల్యే వాహనాన్ని పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త వాహనాన్ని సమర్థవంతంగా వినియోగించి నేర నియంత్రణలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఉప పోలీస్ అధికారి శ్రావణ్ కుమార్, దిశ ఉప పోలీస్ అధికారి, చింతలపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దనాపల్లి గ్రామం నుండి ప్రారంభమైన స్వచ్ఛరథం లాంచనంగా ప్రారంభించిన ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి బుజ్జి.




**ఏలేశ్వరం,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 4:-** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో చెత్త సేకరణ స్వచ్ఛ రథాని ఏలేశ్వరం మండలపరిషత్ అద్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి )చేతుల మీదగా ప్రారంభించారు. ఈ స్వచ్ఛ రథం ద్వారా గ్రామాలలో పొడి చెత్త సేకరణ జరుగుతుందని.చెత్తను స్వచ్ఛ రథానికి అందించే వారికి దానికి తగిన విధంగా, ప్లాస్టిక్, అట్ట, ఐరన్, కాపర్, తదితర డ్రై వెస్ట్ తో దాని తుకానికి సరిపడ నిత్యావసర సరుకులను ఈ స్వచ్ఛ రథం వద్దే ఉచితంగా అందిస్తారని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ గ్రామాల పరిశుభ్రతలో పాలుపంచుకోవాలని కోరారుగ్రామంలో పొడిచెత్త సేకరించి నిత్యవసర వస్తువులు ఇవ్వడం పట్ల విశేషాదరణ లభించింది.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీ మంతెన వెంకట రామరాజు వర్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీమతి ఇనుగంటి అశ్వని, సచివాలయ సిబ్బంది, హెల్త్ వర్కర్లు, ప్రజారోగ్య సిబ్బంది, పాల్గొన్నారు

## బిఆర్ నాయుడుని తొలగించాలంటూ ముద్రగడ గిరిబాబు ఉత్తరకంచిలో ప్రత్యేక పూజలు



**ప్రత్తిపాడు,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 4:-** తిరుమల తిరుపతి దేవస్థాన పవిత్రతను దెబ్బతీస్తున్న చంద్రబాబుకు కలియుగదైవమైన వెంకటేశ్వరస్వామి మంచి బుద్దిని ప్రసాదించాలని ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు మీడియాతో అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి పద్మావతి అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు ముద్రగడ గిరిబాబు నియోజకవర్గ వైసీపీ శ్రేణులతో కలిసి చంద్రబాబుకు మంచి బుద్దిని ప్రదర్శించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా గిరిబాబుకి స్థానిక వైసీపీ నాయకుడు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రామిశెట్టి దొరబాబు ఘన స్వాగతం పలికారు.ఆలయం బయట ప్లకార్డు ప్రదర్శించి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుని సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలోనే అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థాన పవిత్రతను కాపాడుకోవడమే లక్ష్యంగా వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.బి ఆర్ నాయుడు రాసలీలలు,అనైతిక కార్యక్రమాలు,ప్రవర్తన,వాడుతున్న భాష కారణంగా టీటీడీ అప్రతిష్టపాలవుతుందన్నారు.ఫలితంగా కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కూటమి పాలనలో చంద్రబాబు తన రాజకీయం లబ్ధికోసం హిందువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి టీటీడీ పవిత్రతను దిగజార్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చంద్రబాబుకు తన రాజకీయం కన్నా దేవుడేమి ముఖ్యం కాదన్నారు.చంద్రబాబు తక్షణం చిత్తశుద్ధితో బీఆర్ నాయుడుని సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యూత్ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,మండల పార్టీ అధ్యక్షులు రామిశెట్టి నాని,జడ్పీటీసీలు బెహరా రాజ రాజేశ్వరి, గొల్లు చిన దివాణం,గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,గొల్లపల్లి సురేష్,అడపా సోమేశ్,బీశెట్టి అప్పలరాజు,పార్టీ నాయకులు వాసిరెడ్డి జమీలు,శెట్టిబత్తుల కుమార్‌రాజా,గౌతు స్వామి,దళే చిట్టిబాబు,గుడాల వెంకటరత్నం,గొంతిరెడ్డి సతీష్,సకురు గుర్రాజు,నేదుళ్ల శ్రీను, గౌతు గంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




**ఏలూరు (వజ్ర భారతి) ఏప్రిల్ 4:** ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే సమగ్రంగా ప్రస్తావించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా రహదారులు, తాగునీరు, విద్య, వైద్య రంగాలలో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజయవాడ జోనల్ చైర్మన్, జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర గడ్డి మందు తాగిన వ్యక్తి ప్రాణాలను కాపాడిన మెడికవర్ హాస్పిటల్ కాకినాడ వైద్యులు




**కాకినాడ,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 4:-** కాకినాడలోని మెడికవర్ హాస్పిటల్ కాకినాడ, వైద్యులు అత్యవసర పరిస్థితిలో గడ్డి మందు సేవించిన ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడి తమ నైపుణ్యం, సేవాభావాన్ని మరోసారి నిరూపించారు.వివరాల ప్రకారం, గడ్డి మందు తాగిన అనంతరం తీవ్ర అస్వస్థతకు గురైన బాధితుడిని కుటుంబ సభ్యులు వెంటనే మెడికవర్ హాస్పిటల్‌కు తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న వెంటనే వైద్య బృందం పరిస్థితిని అంచనా వేసి అత్యవసర చికిత్స ప్రారంభించింది.ఈ సందర్భంగా డా. జయ ప్రకాష్ ఎమర్జెన్సీ విభాగ వైద్యులు మాట్లాడుతూ, “పేషెంట్ ఆసుపత్రికి చేరుకునే సమయానికి పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉంది. వెంటనే గ్యాస్ట్రిక్ లావేజ్ చేసి శరీరంలో ఉన్న విషపదార్థాన్ని తొలగించాం. సరైన సమయంలో తీసుకున్న చర్యల వల్ల పేషెంట్ ప్రాణాలను కాపాడగలిగాం” అని తెలిపారు.అలాగే డా వంశీ క్రిష్ణ, జనరల్ ఫిజిషియన్ మాట్లాడుతూ, “ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ప్రతి నిమిషం కీలకం. మా టీమ్ సమన్వయంతో వేగంగా స్పందించి అవసరమైన సపోర్టివ్ ట్రీట్మెంట్ అందించాం. పేషెంట్‌ను స్థిరపరిచి తదుపరి చికిత్స అందించాం” అని చెప్పారు.డా రాజ్ కుమార్ , క్రిటికల్ కేర్ వైద్యులు మాట్లాడుతూ , “పేషెంట్‌ను ఐసీయూ లో ఉంచి నిరంతర పర్యవేక్షణలో చికిత్స అందించాం. శ్వాసక్రియ, గుండె స్పందనలు క్రమంగా మెరుగుపడడంతో ప్రస్తుతం పేషెంట్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు” అని వెల్లడించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సెంటర్ హెడ్ ఎన్ అంజిబాబు మాట్లాడుతూ, “మా ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలకు ప్రాధాన్యత ఇస్తాం. అనుభవజ్ఞులైన వైద్య బృందం సమిష్టి కృషితో మరో ప్రాణాన్ని కాపాడగలిగాం. ప్రజలు ఇలాంటి పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి రావడం ఎంతో ముఖ్యం” అని తెలిపారు.ఈ సంఘటన ప్రజలకు ఒక ముఖ్యమైన సందేశాన్ని అందిస్తోంది. విషపదార్థాలు సేవించినప్పుడు ఆలస్యం చేయకుండా తక్షణ వైద్య సహాయం పొందితే ప్రాణాలను రక్షించే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి అని పేర్కొన్నారు. అలాగే ఇటువంటి ప్రమాదకర గడ్డి మందులను వెంటనే రద్దు చేయాలి అని సెంటర్ హెడ్ ఎన్ అంజిబాబు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



## నిబంధనలకు విరుద్ధంగా చర్చి నిర్మాణం

### క్షేత్రస్థాయిలో అధికారుల విచారణ

**కాకినాడ రూరల్,వజ్రభారతి,ప్రతినిధి, స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 4:-** నిబంధనలను అతిక్రమించి చేపట్టిన చర్చి నిర్మాణంపై కాకినాడ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది. కాకినాడ రూరల్ మండలం వాకలపూడి పంచాయతీ పరిధిలోని చర్చి పేటలో జరిగిన ఈ నిర్మాణ పై రెడ్డి ఆశాజ్యోతి అనే మహిళ పి జి ఆర్ ఎస్ లో గత సోమవారం ఫిర్యాదు చేయడంతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన కాకినాడ రూరల్ ఎంపిడిఓ సతీష్, వాకలపూడి పంచాయతీ కార్యదర్శి పాండురంగారావు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.? పి.జి.ఆర్.ఎస్ ద్వారా అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని అనుమతి పొందిన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించాం. సదరు నిర్మాణానికి నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## అమరావతి రాజధానిగా లోక్‌సభ ఆమోదం ఆంధ్రప్రదేశ్‌కు చారిత్రాత్మక నిర్ణయం

### ఎంపిటిసి నాలి శ్రీనివాస్



**జీలుగుమిల్లి (వజ్రభారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 4 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ లోక్‌సభలో ఆమోదం లభించడం రాష్ట్ర చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిందని టీడీపీ సీనియర్ నాయకుడు, పోలవరం నియోజకవర్గ యాదవ సంఘ అధ్యక్షుడు నాలి శ్రీనివాస్ అన్నారు. శనివారం జీలుగుమిల్లిలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నిర్ణయంతో రాష్ట్ర అభివృద్ధికి నూతన దిశానిర్దేశం లభించిందని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతి కేవలం పరిపాలనా కేంద్రం మాత్రమే కాకుండా రాష్ట్ర భవిష్యత్తుకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఎదురైన అనేక సమస్యల మధ్య ఈ నిర్ణయం ప్రజల్లో కొత్త ఆశలను నింపిందని తెలిపారు.అమరావతి నిర్మాణానికి భూములు సమకూర్చిన రైతుల త్యాగాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారి సహకారం లేకుండా ఈ ప్రాజెక్ట్ సాధ్యం కాదని గుర్తు చేశారు.ఈ నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వ చర్యలను స్వాగతిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చేయడానికి అన్ని వర్గాలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## రీ సర్వే ను పరిశీలించిన ఆర్ డి ఓ.



**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 4:** రీ సర్వే కార్యక్రమం లో జాగ్రత్త లు పాటించాలని కొవ్వూరు ఆర్డీఓ కాకర ఆనందరావు తెలిపారు . ఆయన తాళ్లపూడి మండలం లోని మలకపల్లి గ్రామం లో జరుగుతున్న రీ సర్వే పనులను పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడారు. అధికారులకు సూచనలు చేశారు. మలకపల్లి రెవెన్యూ పరిధి లో 2160 ఎకరాలు ఉండగా, ఇప్పటికే 1680 ఎకరాలు సర్వే పూర్తయిందని తాళ్ళపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు . భూములు కొలతలు పూర్తయ్యాక, ప్రతీ రైతుకు భూమి యొక్క వివరాలు అందిస్తామని, ఆ తరువాత తేడాలుంటే అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తహశీల్దార్ అన్నారు . మండల సర్వేయర్ సత్యనారాయణ, మలకపల్లి సర్వే టీమ్, విఆర్వో ప్రకాశ్, ప్రవీన్ తదితరులున్నారు.



## ఇర్రిపాకలో రైతులకు రాజముద్రలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

**జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, ఏప్రిల్, 04:-** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో రైతులకు ప్రభుత్వ రాజముద్రలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసన సభ్యుడు జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ రికార్డుల్లో ఎలాంటి మార్పులు చేయకుండా ఉండేందుకు గీతల సంకేతం (బార్ కోడ్), ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. మొత్తం 762 మంది రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.తహసీల్దార్ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో కొంతమంది నాయకులు భూ రికార్డుల్లో మార్పులు చేసి నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించారని ఆరోపించారు. వాటి ఆధారంగా సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకుని మోసాలకు పాల్పడ్డారని విమర్శించారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించని భూ హక్కుల చట్టాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రైతుల హక్కులను పరిరక్షించేందుకు కొత్త విధానాలను అమలు చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ కొత్త పాస్ పుస్తకాలలో రైతు ఫోటోతో పాటు సంకేత చిహ్నం ద్వారా భూమి వివరాలను తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ దర్శకుడు కొత్త కొండబాబు, సమూహ బాధ్యుడు బస్వా చినబాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నాగబాబు, మార్కెట్ కమిటీ దర్శకుడు బోదిరెడ్ల సుబ్బారావు, జ్యోతుల సత్యమూర్తి, పంతం సత్యనారాయణ, పంతం తమ్మిరాజుబాబు, జ్యోతుల వీరభద్రరావు, రెవెన్యూ పరిశీలకుడు జి. మంగపతి నాయుడు తదితరులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో నూతన కోకాకోలా డిపో ప్రారంభించిన ముద్రగడ గిరిబాబు



**కిర్లంపూడి,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, ఏప్రిల్, 04:-** కిర్లంపూడిలో నక్క అప్పలరాజు నూతన కోకాకోలా డిపో ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రతిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి డిపోను ప్రారంభించారు.ఈ సందర్భంగా గిరిబాబు గారు మాట్లాడుతూ, అప్పలరాజు ఈ వ్యాపార రంగంలో మరిన్ని విజయాలు సాధించి, సంస్థను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## కోటనందూరులో రన్ ఫర్ జీసస్ యేసు క్రీస్తు పునరుత్థాన ప్రకటన ర్యాలీ...



**కోటనందూరు, ఏప్రియల్ 04, వజ్రభారతి (అల్లు అప్పలకొండ) :** కాకినాడ జిల్లా, కోటనందూరు లో బిషప్ పి డేవిడ్ లివింగ్టన్ ఆధ్వర్యంలో కోటనందూరు కాకరాపల్లి జంట గ్రామాలలో ఉన్న చర్చి సంఘ సభ్యులు, సంఘ కాపరులు కలిసి రన్ ఫర్ జీసస్ క్రీస్తు పునరుత్థాన ప్రకటన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ కాపరులు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిషప్ పి డేవిడ్ లివింగ్టన్ మాట్లాడుతూ ఈ లోకంలో సర్వ మానవాళి పాప ప్రక్షాళన కొరకు ఏసుక్రీస్తు శిలువులో మరణించి 3వ రోజున పునరుత్తానుడై సజీవంగా లేచినని, ఏసుప్రభువు ను నమ్ముకున్న వారికి నిత్యజీవము, పాపక్షమాపణ ఉంటుందని తెలియజేస్తూ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘ కాపరులకు, విశ్వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ జి గాబ్రియేలు, బ్రదర్ ఏ సి హెచ్ స్పర్జన్ రాజు, బిషప్ పరిశుద్ధ పాల్, పాస్టర్ వి ప్రసాద్, పాస్టర్ ఎన్ మధుబాబు, పాస్టర్ పి మనోహర్, పాస్టర్ పి జాన్ పాల్, పాస్టర్ పి డేవిడ్ పాల్, పాస్టర్ జి ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.



## ఉంగుటూరు నియోజకవర్గ పోలీస్ స్టేషన్‌లకు

# నూతన వాహనాల బహుకరణ

### ముఖ్య అతిథులుగా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్,పోలవరం ఎమ్మెల్యే చిర్రి



**ఏలూరు (వజ్ర భారతి) ఏప్రిల్ 04:** ఉంగుటూరు నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్‌లకు నూతన వాహనాల బహుకరణ కార్యక్రమం ఏలూరులో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, మంత్రి కొలుసు పార్థసారథి, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖుల చేతుల మీదుగా పోలీస్ అధికారులకు నూతన వాహనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారని, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.నూతన వాహనాల ద్వారా పోలీస్ శాఖ పనితీరు మరింత వేగవంతం అవుతుందని, అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఇవి కీలకంగా ఉపయోగపడతాయని చెప్పారు.కూటమి ప్రభుత్వం పోలీస్ శాఖను అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని, ఆధునిక సదుపాయాలతో పోలీస్ వ్యవస్థను అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో కార్డన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు



**జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, ఏప్రిల్, 04:-** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు జగ్గంపేటలోని నెహ్రూ కాలనీలో శనివారం తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. జగ్గంపేట సీఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో, జగ్గంపేట ఎస్సై టి. రఘునాథరావు, గండేపల్లి ఎస్సై యు.వి. శివ నాగబాబు, కిర్లంపూడి ఎస్సై జి. సతీష్ కుమార్ మరియు సిబ్బంది కలిసి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ తిరుపతిరావు మాట్లాడుతూ, నేరాల నియంత్రణకు మరియు అనుమానితులను గుర్తించడానికి పోలీసులు తరచూ కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కాలనీలో సుమారు 100 ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి, సరైన ధ్రువపత్రాలు లేని 20 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా కాలనీలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా మత్తు పదార్థాల విక్రయం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దొంగతనాలు నివారించేందుకు స్థానికులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు.

## బి.ఆర్ నాయుడును టి టి డి చైర్మన్ పదవి నుంచి తొలగించాలి



### పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

### వైఎస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగపు కార్యదర్శి ఎం, శ్రీనివాస్ రెడ్డి

**పత్తికొండ ఏప్రిల్ 04 (వజ్రభారతి న్యూస్):** పత్తికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, మీడియా మిత్రులతో మాట్లాడిన శ్రీదేవమ్మ మాట్లాడుతూ మహిళల భద్రత, గౌరవం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా ప్రజా పదవుల్లో ఉన్నవారు మరింత బాధ్యతతో ప్రవర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే టిటిడి చైర్మన్ వ్యవహారం ఈ విలువలకు విరుద్ధంగా ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బి.ఆర్ నాయుడును చైర్మన్ పదవి నుంచి తొలగించాలని కోరారు. మహిళల పట్ల గౌరవం లేని వ్యక్తులకు సమాజంలోనూ, ముఖ్యంగా ఆధ్యాత్మిక సంస్థల్లోనూ స్థానం ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు.అదే విధంగా, ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి నిజానిజాలు బయటపెట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటం కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ఈ అంశంపై పార్టీ తరఫున పోరాటం కొనసాగుతుందని శ్రీదేవమ్మ తెలిపారు.ఈ మీడియా సమావేశంలో మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ , వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగపు కార్యదర్శి ఎం,శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కమిటీ నాయకులు, ఎర్రగుడి రామచంద్రారెడ్డి రాతనమోహన్ రెడ్డి జిట్టా నగేష్ యాదవ్, అట్లా గోపాల్ రెడ్డి, రాచపాటి హనుమంతు,ఎం చంద్రశేఖర్ రెడ్డి ఎం మోహన్ రెడ్డి అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఎంపీపీలు,జడ్పిటిసిలు, మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు, అనుబంధ విభాగాల మండల కమిటీ నాయకులు, మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




## పునరుత్థానమైన యేసు ప్రభువును స్మరిస్తూ జగ్గంపేటలో "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం

**జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, ఏప్రిల్, 04:-** పునరుత్థానమైన యేసు ప్రభువును స్మరిస్తూ జగ్గంపేట నియోజకవర్గంలో "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ పాస్టర్ సంఘం ఆధ్వర్యంలో పాస్టర్ జాన్ వెస్లీ అధ్యక్షతన నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల పాస్టర్లు, సంఘ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం పాస్టర్ జాన్ వెస్లీ ప్రార్థనా మందిరం నుంచి ప్రారంభమై జగ్గంపేట గ్రామమంతా సాగింది. ఈ సందర్భంగా యేసు క్రీస్తు పునరుత్థానం గురించి ప్రజలకు తెలియజేస్తూ, దేవుని సందేశాన్ని ప్రచారం చేశారు. క్రైస్తవులు ఐక్యంగా ఉండాలని, మత స్వేచ్ఛకు రక్షణ కల్పించాలని, క్రైస్తవులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛను పరిరక్షించాలని శాంతియుతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘ సభ్యులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ఎక్కడ

### పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగపు కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి



**తుగ్గలి ఏప్రిల్ 04(వజ్ర భారతి న్యూస్):** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆసరాగా ఉన్నటువంటి ఉపాధి హామీ పనులు ఎక్కడని.. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్పుతో పాటు నిబంధనల పేరుతో నిధుల కొరత తో నిర్వీర్యం చేసే కుట్రకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగపు కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . తుగ్గలి లో శనివారం తన స్వగృహంలో ప్రాతికేయలతో మాట్లాడుతూ ఫేస్ యాప్ మరియు నిబంధనలు బూచిగా చూపెట్టి ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సుదూర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉన్న చోటే ఉపాధి కల్పించే గ్రామ గ్రామ సీమలలో తల్లి లాంటి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వాలు నిర్వీర్యం చేసి పేదలను మరింత పేదలుగా చేసే కుట్రలు పన్నుతున్నాయని ఆయన విమర్శించారు. ఉపాధి హామీ పథకంతో పేదలలో ఆత్మగౌరవం, ఆత్మ అభిమానం వచ్చిందని, ప్రభుత్వాలు మరొక్కసారి ప్రజలను బానిసలుగా చేసే విధానాల వైపు మల్లుతున్నారని విమర్శించారు మండలంలో వెంటనే అడిగిన వారందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మండలం లో రోజురోజుకు పెరుగుతున్న మండుటెండల నేపథ్యంలో పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని తాగునీటి వసతి, టెంటు మెడికల్ కిట్టు వంటి సదుపాయాలు పని ప్రదేశాల్లో కల్పించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వాల కుట్రలను కూలీలు గమనించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు పాత పద్ధతిలోనే పేరు మరియు పనిని కొనసాగించాలి అని ఆయన అన్నారు.



## అమరావతి విజయోత్సవం

## ఏపీగుంటలో కొవ్వొత్తుల ప్రదర్శన

### టీ. నర్సాపురం మండలంలో సంబరాలు

**టీ. నర్సాపురం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 4:** అమరావతి రాజధాని విషయంలో పార్లమెంట్ సానుకూల నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలంలో సంబరాలు వెల్లివిరిశాయి. మండలంలోని ఏపీగుంట గ్రామంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో భారీ పాదయాత్ర నిర్వహించారు. గ్రామ వీధుల్లో వెలుగుల మధ్య సాగిన ఈ యాత్ర ప్రజలను ఆకట్టుకుంది. జయహో అమరావతి నినాదాలతో గ్రామం మార్మోగింది. ఏపీగుంట సెంటర్‌లో బాణాసంచా కాల్చుతూ కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.అదేవిధంగా, ప్రముఖ నాయకుల చిత్రపటాల వద్ద నినాదాలు చేస్తూ, ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అమరావతి కోసం పోరాడిన ప్రజల విజయం సాధించిందని, ఆంధ్రుల ఆశలు నెరవేరే దిశగా ఇది కీలక అడుగని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో క్వాలిటీ ఇన్ సేటివ్ కల్చరల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్.



**కోటనందూరు, ఏప్రియల్ 04, వజ్రభారతి (అల్లు అప్పలకొండ).:** కాకినాడ జిల్లా, తుని లోవ కొత్తూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో క్వాలిటీ ఇన్ సేటివ్ కల్చరల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 2 రోజుల నుండి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, లాంగ్ జంప్, హై జంప్, 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్ రన్నింగ్ పోటీలు నిర్వహించినట్లు, దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొనగా 200 మంది విద్యార్థులు అన్ని రంగాలలో ప్రథమ,ద్వితీయ నైపుణ్యతను ప్రదర్శించి విజేతలుగా నిలిచారని తెలియజేశారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి బంగారం,వెండి పథకాలు మరియు మెమెంటో, ప్రశంసా పత్రాలు తలుపులమ్మ లోవ దేవస్థానం మాజీ చైర్మన్ దూలం మాణిక్యం మరియు నేను (కనిగిరి విశ్వేశ్వరరావు ప్రిన్సిపాల్) అందజేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించి అనుమతించిన కాకినాడ జిల్లా డిసిఒ ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ టి ఎస్ అయినటువంటి జి రాజకుమారి మరియు తుని మండలం ఎంఈఓ లకు ఆయా కళాశాల నుండి వచ్చిన పిఈటిలకు ధన్యవాదాలు తెలియజేశారు.






## తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 04:–** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేయట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలు నందు జిల్లాలోని అన్ని మండలాల్లో 'తాగే నీరు' సరఫరా, నీటి సంరక్షణ పనులపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శనివారం ఎంపీడీఓలు,డిప్యూటీ ఎంపీడీఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.వేసవి దృష్ట్యా ఏ గ్రామంలోనూ తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని,అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.భూగర్భ జల మట్టాన్ని పెంచేందుకు ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న నీటి కుంటలు,చెక్ డ్యామ్‌ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.క్షేత్రస్థాయిలో నీటి సమస్యలపై ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని,నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని,జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు.పంచాయతీ కార్యదర్శులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా,కార్యదర్శులతో నీటి సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఏ ఒక్క గ్రామంలో కూడా నీటి సమస్య ఉండకూడదని,అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా చేతి పంపులు లేదా మోటార్లు మరమ్మతులకు గురైతే, వెంటనే బాగు చేయించాలని సూచించారు.గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ నీటి సరఫరాను పర్యవేక్షించాలని,ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని స్పష్టం చేశారు. తాగునీటి పనులకు సంబంధించి నిధుల కొరత లేదని,ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో డీపీఓ సమత, డిప్యూటీ సీఈఓ సుబ్బయ్య, డిఆర్‌డిఏ పీడి నరసయ్య,డ్వామా పీడి విజయేంద్ర ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లికార్జున,తదితర అధికారులు పాల్గొన్నారు.

## కోనసీమలో వైఎస్ఆర్‌సీపీ శక్తి ప్రదర్శన -- అభినందన సభలో సందడి

### యండగండిలో పరామర్శతో మానవీయత చాటిన ముదునూరి మురళీకృష్ణ రాజు





ప్రత్తిపాడు,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 4:– డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం సిఆర్‌సి ఫంక్షన్ హాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ప్రతినిధుల అభినందన సన్మాన సభ ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిర్ల జగ్గిరెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పార్టీ శక్తిని ప్రతిబింబించింది.గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ కాలంలో ప్రజలకు సేవలందించిన జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ప్రజా సేవలో వారి పాత్రను కొనియాడుతూ నాయకులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, అమలాపురం పార్లమెంట్ పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు, మాజీ మంత్రి, రాష్ట్ర పిఏసి సభ్యులు గొల్లపల్లి సూర్యారావు హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు.సభలో మాట్లాడిన నాయకులు, గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు పార్టీకి వెన్నెముకలని పేర్కొంటూ, వారి సేవలను గుర్తించి సన్మానం చేయడం గర్వకారణమని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు. సభ ప్రాంగణం నినాదాలతో మార్మోగి, పార్టీకి ఉన్న బలాన్ని ప్రతిఫలించింది.ఇదే రోజు పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం యండగండి గ్రామంలో జరిగిన పరామర్శ కార్యక్రమం మానవీయ విలువలను చాటింది. మాజీ మంత్రి, రాష్ట్ర పిఏసి సభ్యులు, ఆచంట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు తండ్రి చెరుకువాడ వెంకట నరసింహరాజు ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు గ్రామానికి చేరుకొని రంగనాథరాజుని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వెంకట నరసింహరాజు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.పార్టీ నాయకులు కేవలం రాజకీయ కార్యక్రమాల్లోనే కాకుండా, ఇలాంటి దుఃఖ సమయంలో కూడా కుటుంబాల పక్కన నిలబడటం ద్వారా తమ మానవీయతను చాటుతున్నారని స్థానికులు అభిప్రాయపడ్డారు.ఈ రెండు కార్యక్రమాలు వైఎస్ఆర్‌సీపీ నాయకత్వం ప్రజలతో ఉన్న అనుబంధాన్ని, కార్యకర్తలతో ఉన్న ఐక్యతను స్పష్టంగా చూపించాయి. పార్టీ బలోపేతం దిశగా ఇలాంటి కార్యక్రమాలు మరింత ఊపును తీసుకువస్తాయని నాయకులు పేర్కొన్నారు.

## ఏలేరు మిగులు భూముల ఆక్రమణపై సీపీఐ ఎంఎల్ నిరసన

### మర్రి వీడు గ్రామంలో ఆందోళన కార్యక్రమం



**ఏలేశ్వరం:వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 4:** శనివారం ఏలేశ్వరం మండలం మర్రి వీడు గ్రామంలో సీపీఐ ఎంఎల్ మండల కమిటీ నాయకత్వంలో ఏలేరు ప్రాజెక్టు మిగులు భూముల ఆక్రమణపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి గండేటి పెదనాగమని నాయకత్వం వహించగా, ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోసిరెడ్డి గణేశ్వరరావు మాట్లాడుతూ, ఏలేరు ప్రాజెక్టు మిగులు భూములు పోరాటాల ఫలితంగా సుమారు ఇరవై సంవత్సరాల క్రితం మర్రి వీడు, జే అన్నవరం గ్రామాలలో పేదలకు పంపిణీ చేయబడినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ భూములు గ్రామ పెత్తందారుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.మర్రి వీడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ఓలిపల్లి శ్రీకాంత్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పేరు చెప్పి పేదలను బెదిరిస్తూ సుమారు ఇరవై ఎకరాల భూమిని ఆక్రమించి పామాయిల్ తోటను ఏర్పాటు చేశారని ఆరోపించారు. దళిత పేదల భూములను స్వాధీనం చేసుకుని కార్పొరేట్ వ్యవసాయం చేస్తున్నారని విమర్శించారు.ఏలేరు ప్రాజెక్టు నిమిత్తం రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల్లో, నీటిముంపు కాని భూమిని మర్రి వీడు గ్రామంలో నష్టపరిహారం పొందిన పలివేల బ్రహ్మం భూమిని దళితులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. అయితే ఆ భూములను పేదలు కేవలం సాగు చేసుకునేందుకు మాత్రమే హక్కు కలిగి ఉండగా, అధికార అండతో ఓలిపల్లి శ్రీకాంత్ బోర్లు వేయించి, పైపులు వేసి పామాయిల్ తోటను పెంచుతూ ఆక్రమిస్తున్నారని ఆరోపించారు.ఈ విషయాన్ని ప్రశ్నించిన దళితుడు అడ్డాల ప్రభుదాసు దంపతులను కులపేరుతో దూషించడం, అసభ్యంగా ప్రవర్తించడం దారుణమని ఖండించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే పేరు చెప్పి భయభ్రాంతులకు గురిచేయడం కూడా తీవ్రమైన విషయం అని పేర్కొన్నారు.ఏలేరు ప్రాజెక్టు అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం బాధాకరమని, ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు, మండల కార్యదర్శి గండేటి పెదనాగమని, సహాయ కార్యదర్శి కందుల కృపా ప్రసాద్, గిరిజన సంఘం నాయకులు సోమల కుశల, నాగులపల్లి అర్జునుడు, పాక లోవబాబు, వల్లికొండలరావు, గుమ్మడి పాదాలమ్మ, మిరప లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఇట్లు,కోసిరెడ్డి గణేశ్వరరావు సీపీఐ ఎంఎల్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి, ఏలేశ్వరం.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవానికి ఘన ఏర్పాట్లు

### ప్రతి కార్యకర్త ఇంటిపై జెండా ఎగరవేయాలి: చిట్టా మధు



**గొల్లప్రోలు,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 4:-** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి కార్యకర్త తన ఇంటిపై పార్టీ జెండాను ఎగరవేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు పిలుపునిచ్చారు. శనివారం గొల్లప్రోలు బిజెపి కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 6న ఆవిర్భావ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. 1980 ఏప్రిల్ 6న అటల్ బీహారి వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ వంటి మహానేతల నాయకత్వంలో బిజెపి పార్టీ స్థాపించబడిందని గుర్తు చేశారు. 1951లో స్థాపించబడిన భారతీయ జనసంఘ్ నుండి విడిపోయి బిజెపి ఒక కొత్త రాజకీయ శక్తిగా అవతరించి, తక్కువ కాలంలోనే దేశ రాజకీయాల్లో కీలక స్థానం సంపాదించిందని వివరించారు.సాంస్కృతిక జాతీయవాదం, సమగ్ర మానవతా సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న పార్టీగా బిజెపి ఎదిగిందని ఆయన పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, జాతీయ భద్రత, పారదర్శక పాలన లక్ష్యాలతో పార్టీ ముందుకు సాగుతోందని అన్నారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా పార్టీ జెండా ఆవిష్కరణలు, సేవా కార్యక్రమాలు, ప్రజలతో మమేకమయ్యే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త తన ఇంటిపై జెండాను ఎగరవేయడం ద్వారా పార్టీ పట్ల గౌరవాన్ని, నిబద్ధతను చాటాలని కోరారు.అలాగే ప్రతి వార్డులో, ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త శక్తి అవసరమని, గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అందరూ కలిసికట్టుగా పనిచేస్తే మరింత విజయాలు సాధించగలమని ఆయన అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.

## ప్రత్యేకధికారిగా భాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ.



**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 4:** తాళ్లపూడి పంచాయతీ ప్రత్యేకధికారిగా తాళ్లపూడి ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి భాధ్యతలు స్వీకరించారు. సర్పంచులు పాలన ముగియటం తో ప్రతి గ్రామ పంచాయతీలకు ప్రత్యేకధికారులను నియమించిన విషయం తెలిసిందే.కాగా మలకపల్లి పంచాయతీ లో డిప్యూటీ ఎండివో కె.వీరన్న భాధ్యతలు స్వీకరించి పంచాయతీ ని సందర్శించారు.

## ఏలేశ్వరం గురుకుల పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు

### జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి లంక గోపీనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు




**ఏలేశ్వరం,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 4:-** కాకినాడ జిల్లా ఏలేశ్వరం పట్టణంలోని పి.యం. శ్రీ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి లంక గోపీనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సులో పాఠశాల మరియు కళాశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి లంక గోపీనాథ్ మాట్లాడుతూ, బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం, బాల్య వివాహాలు మరియు అంతర్జాల నేరాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం ద్వారా పిల్లల హక్కులను ఎలా రక్షించుకోవాలో వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక నష్టాలను వివరించి, వాటి చట్టపరమైన పరిణామాలను తెలియజేశారు. అలాగే అంతర్జాల భద్రతపై ముఖ్యమైన సూచనలు చేస్తూ చేయవలసినవి, చేయకూడనివి వివరించారు. సాంకేతికతను జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు చట్టాలను గౌరవించే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శారద, ఎస్సై రామలింగేశ్వరరావు, న్యాయవాదులు రాజాల చిట్టిబాబు, గురుకుల పాఠశాల మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థినులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బోట్ మెన్ సొసైటీ ఇసుక ర్యాంపుల వివాదం పరిష్కారం.



**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 4:** తాళ్లపూడి మండలం లోని బోట్ మెన్ సొసైటీ ఇసుక ర్యాంపుల వివాధాలకు ఎట్టకేలకు తెరపడింది. వేగేశ్వరపురం లో పుట్టిన వైరం మిగతా ర్యాంపులకు పాకింది. చివరకు కొవ్వూరు లో పార్టీ పెద్దలు వివాదాలకు తెరపడేలా చర్యలు తీసుకోవటం తో కథ సుఖాంతం అయ్యింది. ప్రక్కిలంక, తాళ్లపూడి లో రెండు ర్యాంపులు తిరిగి ప్రారంభమయ్యాయి.

## ఈస్టర్ సందర్బంగా సమాధులను ముస్తాబు చేసిన క్రైస్తవ విశ్వాసులు



**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 4:** క్రైస్తవులు జరుపుకునే సమాధుల పండుగ నిమిత్తం పలు గ్రామాల్లో వారి పెద్దల సమాధుల వద్ద శుభ్రపరిచి రంగులు వేసే కార్యక్రమాలను చేపడుతున్న దృశ్యాలు దర్శన మిస్తున్నాయి. తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గోధావరి నదితీరం లో గల సమాదులు కు బల్లిపాడు ఆర్ అండ్ బి రోడ్ ప్రక్క, మలకపల్లి లో ఆర్ అండ్ బి రోడ్ ప్రక్క పండుగ కోసం రంగులు తో సిద్ధం చేస్తున్నారు.

## బీఆర్ నాయుడు తీరుపై వైసీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రాజీవ్ రెడ్డి ఆగ్రహం

**ఎమ్మిగనూరులో బిఆర్ నాయుడు పై నిరసన ర్యాలీ చేపట్టిన వైసీపీ పార్టీ నాయకులు.**

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 4, వజ్రభారతి (కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి ):** ఎమ్మిగనూరు ట్యాంక్ బండ్ రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ శ్రేణులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. పార్టీ ఇన్చార్జ్ రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, ఛైర్మన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంపై మండిపడ్డారు. పవిత్ర క్షేత్రానికి బాధ్యుడిగా ఉండి ఇలా వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



# అమరావతి చట్టబద్ధతకు దీపాలతో ఘన సంబరాలు

## రాష్ట్ర భవిష్యత్తుకు మైలురాయి: ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా

**ప్రత్తిపాడు,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 4:-** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం: రాజధాని అమరావతికి చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక విజయమని పేర్కొంటూ ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడిలోని తన నివాసంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా దీపాలు వెలిగించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇంటి ముందు దీపాల వెలుగులతో ప్రత్యేకంగా అలంకరించి సంబరాలు జరుపుతూ ఈ విజయాన్ని ప్రజలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమరావతి కేవలం ఒక రాజధాని మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. అమరావతికి చట్టబద్ధత రావడం వల్ల అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని, పెట్టుబడులు ఆకర్షితమవుతాయని, యువతకు ఉద్యోగావకాశాలు విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం కోసం తమ భూములను ఇచ్చిన రైతుల త్యాగాలను ఈ సందర్భంలో ఆయన స్మరించారు.



వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేరే దిశగా ఈ నిర్ణయం ఒక కీలక అడుగని చెప్పారు. రైతుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి నాయకుడి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అమరావతి రూపుదిద్దుకుంటుందని తెలిపారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రపంచస్థాయి నగరంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని అన్నారు. ఈ విజయంతో రాష్ట్ర ప్రజల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నదని, అన్ని వర్గాల ప్రజలు అమరావతి అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రజల ఐక్యత, సహకారం ఉంటే అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా అవతరిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగిస్తూ సంబరాలు జరిపారు. నినాదాలతో ప్రాంతం మార్మోగగా, పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమం ఉత్సాహభరితంగా, విజయవంతంగా ముగిసింది.

## ఆస్పరిలో విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమావేశం మరియు ఫ్రీ గ్రీవెన్స్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న... విశ్వబ్రాహ్మణ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది హరికృష్ణ ఆచారి

### ఆయా మండలాలలో ప్రతి వారం జరిగే ఫ్రీ గ్రీవెన్స్ ఈ కార్యక్రమాన్ని విశ్వబ్రాహ్మణులు సద్వినియోగం: హరికృష్ణ ఆచారి

**ఆస్పరి ఏప్రిల్ 4, వజ్రభారతి ( కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** కర్నూలు జిల్లా ఆస్పరిలో మండలంలో విశ్వబ్రాహ్మణ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి ఆచారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సోదరుల ఆత్మీయ సమావేశం ఫ్రీ గ్రీవెన్స్ మరియు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా విశ్వబ్రాహ్మణ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, యువ న్యాయవాది హరికృష్ణ ఆచారి, జిల్లా అధ్యక్షులు బ్రహ్మయ్య ఆచారి, కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు కమ్మరి పద్మావతిలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణులకు ఎటువంటి సమస్యలను వారి సమస్యలను రాతపూర్వకంగా అర్జీలు సమర్పించాలని తద్వారా వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో సమస్యలపై అర్జీలు రాగా వాటిని



పరిష్కరిస్తామని అధ్యక్షుడు హరికృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కుల పోరాట సమితి, ఆస్పరి మండల అధ్యక్షుడు సిద్ధప్ప చారి, ఆదోని నియోజకవర్గం అధ్యక్షులు సతీష్ ఆచారి, పత్తికొండ నియోజకవర్గం అధ్యక్షులు హేమంత్ ఆచారి, ధర్మేంద్ర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# ఒకే బస్సులో కిక్కిరిసిన ప్రయాణం - విద్యార్థుల ప్రాణాలతో ఆట?

## పీక్ టైమ్‌లో రవాణా లోపాలు... ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న పరిస్థితులు

**కాకినాడ,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 4:-** ప్రజా రవాణా వ్యవస్థలో తీవ్ర నిర్లక్ష్యం బయటపడుతోంది. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడంతో బస్సులు కిక్కిరిసిపోతూ, విద్యార్థులు, మహిళలు ప్రాణాల పణంగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. బస్సుల్లో నిలబడటానికే స్థలం లేకుండా తలుపుల వద్ద వేలాడుతూ ప్రయాణిస్తున్న దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రత్యేకంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రతిరోజూ ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లోనే ప్రయాణం చేస్తున్నారు. బస్సుల్లో గాలి సరిగా రాకపోవడం, తీవ్ర రద్దీ, ఎక్కే సమయంలో తోపులాటలు, దిగే సమయంలో ఇబ్బందులు వారిని తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో బస్సు తలుపుల దగ్గర వేలాడుతూ ప్రయాణించాల్సి రావడం ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. ప్రయాణికులు చెబుతున్నదేమిటంటే, ఉదయం మరియు సాయంత్రం పీక్ సమయాల్లో బస్సుల సంఖ్య తక్కువగా ఉండటంతో ఒక్కో బస్సులోనే అధిక సంఖ్యలో ప్రయాణికులు ఎక్కాల్సి వస్తోంది. దీంతో మహిళలు, చిన్నపిల్లలు మరింత కష్టాలను ఎదుర్కొంటున్నారు. కొంతమంది మహిళలు అసౌకర్యాలకు గురవుతున్నట్లు వాపోతున్నారు. స్థానికులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, “ప్రతి రోజు పిల్లలు సురక్షితంగా ఇంటికి చేరుతారా అనే భయం వెంటాడుతోంది” అని



చెబుతున్నారు. ఇప్పటికే చిన్నపాటి ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితులు కొనసాగితే ఎప్పుడైనా పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ప్రజా రవాణా వ్యవస్థలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యాన్ని వెంటనే సరిదిద్దాలని కోరుతున్నారు. ప్రజల డిమాండ్లు: పీక్ సమయాల్లో అదనపు బస్సులు నడపాలి. విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలి. మహిళలు, చిన్నపిల్లల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. బస్సుల్లో పరిమితి మించకుండా కఠిన నియంత్రణలు అమలు చేయాలి. రవాణా శాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు



నిర్వహించాలి. ప్రజా రవాణా అనేది సామాన్య ప్రజల జీవితంతో ముడిపడి ఉన్నదని, అందులో భద్రత అత్యంత ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్తులో జరిగే ప్రమాదాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

## బాల్య వివాహాలను అరికడదాం.. ఆడపిల్లను చదివిద్దాం!

**నల్లజర్ల, వజ్రభారతి, ఏప్రిల్ 4:** ఆడపిల్లను చదివిద్దాం! బాల్య వివాహ రహిత భారత్ ను సృష్టిద్దాం అంటూ అంగన్వాడీ ఉద్యోగుల ఆధ్వర్యంలో విన్నూత్న ప్రతిజ్ఞ జరిగింది. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెంలో వేంచేసి వున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి ఆలయం దగ్గర శనివారం స్వామి సాక్షిగా జరిగిన ఈ ప్రతిజ్ఞ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. వెంకన్నకు ఇష్టమైన శనివారం కావడంతో భక్తులుకూడా ఆలయం దగ్గర భారీగానే ఉండటంతో ‘బాల్యవివాహ నిషేధ ప్రతిజ్ఞ’ ప్రజలందరికీ చేరింది. బాల్య వివాహరహిత భారత్ సంకల్పయాత్రలో భాగంగా ప్రత్యేక ప్రచారరథం ప్రకాశరావుపాలెం గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించింది. సర్పంచ్ కొత్తూరి జాన్ విక్టర్ ప్రచార కార్యక్రమం ప్రారంభించగా అంగన్వాడీ ఉద్యోగులు కె.కనకదుర్గ, టి.వి.ఎల్.కుమారి, వై.బేబీ, కె.నాగమణి, పి. సూర్యకుమారి, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# స్లూయిజ్‌ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు

## 7 స్లూయిజ్‌ల నిర్మాణానికి రూ. 1.96 కోట్లు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం

### సాగునీటిలో ఇబ్బందులు రానీయకుండా చర్యలు

### తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి

**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 04:** ఆకస్మిక వరదలు, వర్షాలు సమయంలో తణుకు నియోజకవర్గంలో రైతులకు ఇబ్బందులు రానీయకుండా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. తణుకు మండలం ముద్దాపురం, కోనాల గ్రామాల్లో వరి పంటలు ముంపునకు గురి కాకుండా స్లూయిజ్‌ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రూ. 1.96 కోట్లు నిధులతో ఇప్పటికే ప్రభుత్వం నుంచి పరిపాలన నిధులు రావడంతోపాటు టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి అయ్యిందన్నారు. ప్రస్తుత వేసవిలో పనులు ప్రారంభించేలా ప్రణాళికలు చేసినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానీయకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతోపాటు సాగునీరు సకాలంలో అందించలేక పూర్తి వైఫల్యం చెందారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పక్షాన నిలబడుతూ వారికి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే రాధాకృష్ణ వివరించారు.

# అమడగూరు మండల ఇంచార్జ్ తహసీల్దార్‌గా మారుతి ప్రకాష్ బాధ్యతలు స్వీకారం.



**అమడగూరు,వజ్రభారతి ఏప్రిల్ 4:** అమడగూరు మండల ఇంచార్జ్ తహసీల్దార్‌గా మారుతి ప్రకాష్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం అమడగూరులో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రామనాథరెడ్డి అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్లడంతో,ఆయన స్థానంలో మారుతి ప్రకాష్‌ను ఇంచార్జ్ తహసీల్దార్‌గా నియమించినట్లు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన మారుతి ప్రకాష్‌కు స్థానిక మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,ఆర్ఐ రామకృష్ణారెడ్డి,మండల ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండల అభివృద్ధి కార్యక్రమాల్లో సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

# పొలం తగాదాలతో అన్నదమ్ముల మధ్య ఘర్షణ

### రంగప్ప నాయుడుకు తీవ్ర గాయాలు

**తుగ్గలి ఏప్రిల్ 4 (వజ్ర భారతి న్యూస్):** మండల పరిధిలోని ఎద్దుల దొడ్డి గ్రామంలో బోయ కొత్తికొండ పులికొండ, బోయ కోతి కొండ వెంకటరాముడు అన్నదమ్ముల మధ్య శనివారం రాత్రి ఘర్షణ చోటు చేసుకోవడం జరిగింది. ఈ ఘర్షణలో రంగప్ప నాయుడుకు తీవ్ర గాయాలు గురయ్యాడు. పులికొండ, వెంకటరాముడు స్వయాన అన్నదమ్ములు. గత కొంతకాలం నుండి వీరు కుమారుల మధ్య పొలం తగాదా నడుస్తూ ఉండడంతో గత సంవత్సరం పులికొండ పై దాడి చేయడం జరిగింది. అప్పటినుండి వీరి మధ్య నిత్యం ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. అయితే శనివారం రాత్రి జరిగిన ఘర్షణలో రంగప్ప నాయుడు పై పులికొండ కుమారులు వేటకుడవలతో కాలు నరికినట్లు తెలుస్తుంది. అలాగే తలపై కూడా దాడి చేసినట్లు తెలుస్తుంది. దాడి గురైన రంగప్ప నాయుడు పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై తుగ్గలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భ్రష్టు పట్టించిన.. కూటమి ప్రభుత్వం

## తిరుమల తిరుపతి దేవస్థానంను కళంకంగా మార్చిన బి ఆర్ నాయుడు తొలగించాలి










**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 4:** తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టకు కళంకంగా మారిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును ఆ పదవి నుంచి తక్షణమే తొలగించాలని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. తణుకు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పార్టీ పిలుపుమేరకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కారుమూరి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతిష్ట కలిగిన కళియుగ దైవం వేంకటేశ్వరుడి సన్నిధిని ఎంతో పవిత్రంగా చూసుకోవాల్సి ఉండగా, సభ్యసమాజం తలదించుకునేలా ప్రవర్తించిన చైర్మన్ బీఆర్ నాయుడును ఆ పదవిలో కొనసాగించడం దౌర్భాగ్యమన్నారు. ఇప్పటివరకు శ్రీవారి ప్రతిష్టకు, భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా లడ్డు ప్రసాదంలో పంది కొవ్వు, జంతువుల కొవ్వు అని మరల బాత్రూమ్‌లు కడిగే యాసిడ్స్ కలిశాయంటూ నానాయాగి చేసిన స్వామి ప్రతిష్టకు భంగం కలిగేలా చంద్రబాబు సర్కారు చేసిందని విమర్శించారు. బీఆర్ నాయుడు రాసలీలల వ్యవహారం బయటకు వచ్చినప్పటికీ ఈ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ఉంటూ శ్రీవారి పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో చేసిన చైర్మన్‌లు అందరూ కూడా ఎంతో పవిత్రంగా ఉంటూ స్వామివాకి కైంకర్యాల్లో పాల్గొన్నారని, మీ రెండేళ్ల కాలంలో మహిళలని, దళితులని, వృద్ధులని ఎవరికీ గౌరవం లేకుండానే ఉన్నారని బీఆర్ నాయుడును కూడా అలానే కొనసాగించడం సిగ్గుచేటన్నారు. ఆ స్వామి ఆగ్రహానికి గురవుతే ఏం జరుగుతుందో భవిష్యత్తులో చూస్తారని అన్నారు. చంద్రబాబు చెబితే నేను రాజీనామా చేస్తానని ఆయన చెబుతున్నప్పటికీ కొనసాగించడంలో ఉద్దేశ్యమేంటో అర్థం కావడంలేదని అన్నారు.

**శ్రీవారి పవిత్రతను కాపాడాలి...**

కళియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రతను కాపాడే విధంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును పదవి నుంచి తప్పించాలని స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరు, తణుకు నియోజకవర్గ పరిశీలకులు కొట్టు నాగు డిమాండ్ చేశారు. తణుకు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ మంత్రి కారుమూరి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిష్ట కలిగిన శ్రీవారి ఆలయంలో బీఆర్ నాయుడు వంటి వ్యక్తి చైర్మన్‌గా ఉండేందుకు అర్హుడు కారని అన్నారు. ఇటీవల కాలంలో ఆయన అసభ్యకర ప్రైవేటు వ్యవహారాలు బహిర్గతం అయినప్పటికీ టీటీడీ చైర్మన్ పదవి నుంచి తొలగించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి, వైఎస్సార్‌సీపీ పంచాయితీరాజ్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి సీతారాం, లీగల్‌సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెలగల సాయిబాబారెడ్డి, నాయకులు జల్లూరి జగదీష్, చోడే గోపికృష్ణ, మెహర్ అన్సారీ, నూకల కనకదుర్గ, సప్పా బలరామకృష్ణ, గెల్లా జగన్, పొట్ల సురేష్, నల్లూరి సోమేశ్వర చంద్రశేఖర్, బిరుదుకోట చింతన్న, కొమ్మోజు రామకృష్ణ, గెద్దా శ్రీకాంత్, యారబాటి రామకృష్ణ, షేక్ జిలాని, పైడి సాయిసూర్య పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే రైతులకు అధిక ప్రాధాన్యత

## రైస్ మిల్లు ప్రారంబోత్సవం కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



ఓడి చెరువు,వజ్ర భారతి ఏప్రిల్ 04:-కూటమి ప్రభుత్వంలోనే రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అభివర్ణించారు.ఓడి చెరువు మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి సోదరుడు రాజారెడ్డికి చెందిన రైస్ మిల్లును, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శనివారం ప్రారంభించారు.ముందుగా రైస్ మిల్లులో ప్రత్యేక పూజలు నిర్వహించి మిల్లును ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా రూ.20వేలు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామని తెలిపారు.పుట్టపర్తి నియోజకవర్గంలో 44 348 రైతులకు 86.87 కోట్లు రైతులకు అన్నదాతసుఖీభవ పథకం ద్వారా మంజూరు చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే,గత ప్రభుత్వం ధాన్యానికి చెల్లించాల్సిన బకాయిలను పూర్తిగా చెల్లించామని తెలిపారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు చేసిన 20 రోజుల్లో రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తోందని వెల్లడించారు.అనంతరం ఓడి చెరువు మండల కేంద్రంలో స్వచ్ఛ రథాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో స్వచ్ఛ రథాన్ని మంజూరు చేసిందని,ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, మండల టిడిపి కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర,సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా,రిటైర్డ్ టీచర్ జీవి ఆదినారాయణ,పిట్టా ప్రభాకర్ రెడ్డి,పిట్టా రాజారెడ్డి, పిట్టా శివ శంకర్ రెడ్డి,మల్లాపల్లి ఓబుళరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి,సోమశేఖర్, సౌదీ నాగరాజు, షాను,జాకీర్, ఇర్షాద్ ఆరీఫ్,రామాంజనే యులు, గంగాధర్ బుద్దల గోపీనాథ్ రెడ్డి,రఘునాథ్ రెడ్డి,టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు సొంత గూడు

## కానుకుంట గ్రామ సర్పంచ్ ఇప్ప పెంట రెడ్డి



**గుమ్మడిదల మున్సిపల్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 04 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఇప్ప పెంట రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ సొంతింటి కళ నేరవేరుతుందని గ్రామ సర్పంచ్ ఇప్ప పెంటారెడ్డి తెలిపారు, సంవత్సరాల తరబడి ఆశగా ఎదురుచూస్తున్న పేదలకు ప్రజా ప్రభుత్వ పాలనలో పేదలకు ఇండ్ల,నిర్మాణాలుసాధ్యమవుతుంద అన్నారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాషా, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంజాత్ ఖాన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెసు పార్టీ గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యం కేసు నమోదు

**జీలుగుమిల్లి (వజ్రభారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్04:** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని అంకన్నగూడెం గ్రామంలో మహిళ అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, అంకన్నగూడెం గ్రామానికి చెందిన ములకలపల్లి మధు (24) అనే యువకుడు తన తల్లి ములకలపల్లి జగద (48) అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన మార్చి 23వ తేదీ ఉదయం సుమారు 8 గంటల సమయంలో చోటుచేసుకున్నట్లు తెలిపారు. కాగా, ఈ విషయంపై ఏప్రిల్ 4వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పోలీసులకు ఫిర్యాదు అందింది. మానసిక ఆందోళనకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆ తర్వాత మార్చి 23వ తేదీ ఉదయం ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఆమె వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ పోలీసులను ఆశ్రయించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అదృశ్యమైన మహిళను గాలించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు.




## కర్నూలో హత్య కేసులో ఏడుగురు నిందితులని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్న పోలీసులు.

**కర్నూల్ 4, వజ్రభారతి ( జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం కె. సింగవరానికి చెందిన బోయ మల్లికార్జున హత్య కేసులో ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐ తబ్రేజ్ బృందం కోడుమూరులోని పత్తికొండ రోడ్డులో వీరిని అదుపులోకి తీసుకున్నారు. మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నిందితులకు ఈనెల 17 వరకు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ వేణుగోపాల్ రాజు తెలిపారు.

## పాత్రికేయులు ఆధ్వర్యంలో సర్పంచ్ ఉపసర్పంచ్ లకు ఘన సన్మానం



**ఓడి చెరువు,వజ్ర భారతి ఏప్రిల్ 4:** మండలంలోనీ సున్న0పల్లి గ్రామ పంచాయతీ సచివాలయంలో గ్రామ సర్పంచ్ ధారా లక్ష్మీదేవిమ్మ,ఉప సర్పంచ్ నంది ఉత్తప్పకి పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా,గ్రామ పంచాయతీకి వీరు అందించిన సేవలు గుర్తించి,పత్రికా విలేకరులు ప్రజా పవర్ విలేఖరి నరసింహులు, వజ్ర భారత్ విలేకరి మురళి వీరికి శ్యాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మజ, మహిళా పోలీస్ జమున,వెల్ఫేర్ అసిస్టెంట్ బి.వెంకటేష్,డిజిటల్ అసిస్టెంట్ మహేంద్ర రెడ్డి, సచివాలయం సర్వేయర్ నరేంద్ర, శ్రీనివాసులు, యువనాయకుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో వెంకటనారాయణ




**కోటనందూరు, ఏప్రియల్ 04, వజ్రభారతి (అల్లు అప్పలకొండ):** కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కోటనందూరు, కమతం మల్లవరం, కే ఓ అగ్రహారం గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో పి వెంకటనారాయణ అదనపు బాధ్యతలు చేపట్టారు. గత పంచాయతీ పాలకవర్గము కాలపరిమితి ఈ నెల 2వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. 3 పంచాయతీలకు అదనపు బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో వెంకటనారాయణకు మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు, పంచాయితీ సిబ్బంది తదితరులు అభినందించారు.

## బుట్టాయిగూడెం ఎస్సైగా చెన్నారావు బాధ్యతలు స్వీకారం

**బుట్టాయగూడెం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్04:** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా చెన్నారావు శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు కామవరపుకోట మండలం తడికలపూడి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన ఆయనను, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బదిలీపై బుట్టాయిగూడెంకు నియమించారు. ఈ సందర్భంగా చెన్నారావు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని చట్టం, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.



# కటికి జీవన విధానం...

# రేషన్ కార్డు వచ్చిన వేళ..

### దాతలు ఇచ్చే ఆహారమే.. బ్రతుకుతెరువు

### భర్తలేని నిరుపేద మహిళ పూలమట్ల రమణమ్మ జీవితంలో వెలుగులు

### డాక్టర్ ఎమ్మెల్యే రాగమయి దయానంద్ బొంతు సుమలత వేణుకు అభినందనలు





**సత్తుపల్లి (ఖమ్మం) ఏప్రిల్ 4 ( వజ్రభారతి ఇండిపెండెంట్ సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ బట్రా):** సమాజంలో అభివృద్ధి అనేది అందరికీ సమానంగా అందాలని మనం భావిస్తాము. కానీ వాస్తవ పరిస్థితులు చూస్తే ఇంకా చాలా కుటుంబాలు కనీస అవసరాల కోసం పోరాడుతున్నాయి. ఒక చిన్న పత్రం---రేషన్ కార్డు---లేకపోవడం వల్ల ఎన్నో కుటుంబాలు పేదరికపు చీకటిలోనే మగ్గిపోతున్నాయి. అలాంటి ఒక కుటుంబం కథ సత్తుపల్లి మున్సిపాలిటీ మూడవ వార్డులో అంబేద్కర్ నగర్ వెలుగులోకి వచ్చింది.

**రేషన్ కార్డు లేకుండా**

**ఎదురైన కష్టాలు.. ప్రభుత్వ పథకాలు అందక,**

భర్తలేని నిరుపేద మహిళ పూలమట్ల రమణమ్మ జీవితం గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన కష్టాలతో సాగింది. ఇంట్లో గింజలు లేక ఆకలితో బాధపడే రోజులు, పిల్లలతో కలిసి వీధివీధి తిరిగి బిక్ష అడిగి పొట్ట నింపుకునే పరిస్థితి, మధ్యాహ్న సమయంలో దాతలు ఇచ్చే అన్నం మీద ఆధారపడి జీవించడం---ఇవి ఆమె దైనందిన జీవితం. ప్రభుత్వ పథకాలు ఉన్నప్పటికీ, రేషన్ కార్డు లేకపోవడం వల్ల ఆమెకు ఆ ప్రయోజనాలు అందలేదు.

**వెనుకబడిన సామాజిక వర్గం సమస్యలు**

రమణమ్మకు చెందిన కుటుంబం సమాజంలో అత్యంత వెనుకబడిన పరిక ముగ్గల సామాజిక వర్గానికి చెందినది. వీరి జనాభా తక్కువగా ఉండటం, రాజకీయంగా లేదా సామాజికంగా ప్రాబల్యం లేకపోవడం వల్ల వీరి సమస్యలు ఎప్పటికీ పెద్దగా వెలుగులోకి రావు. వీరు బుర్రకథలు, పాటలు, గానాలు చేస్తూ జీవనం సాగించే కళాకారులు. అయినప్పటికీ, కాలక్రమేణా వారికి ఆదరణ తగ్గిపోవడంతో జీవనోపాధి మరింత కష్టంగా మారింది.సత్తుపల్లిలో ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్నప్పటికీ, ఈ కుటుంబం ఎటువంటి అభివృద్ధిని చూడలేదు. వారి పరిస్థితి కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తూనే ఉంది. ముఖ్యంగా రమణమ్మలాంటి మహిళలు ప్రభుత్వ పథకాల నుంచి దూరంగా ఉండటం, వారి జీవితాలను మరింత కఠినతరం చేసింది.

**స్థానిక నాయకుల సహకారంతో రేషన్ కార్డు మంజూరు...**

ఇలాంటి సమయంలో, మూడవ వార్డు ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చారు. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు ఆధ్వర్యంలో, వార్డు కౌన్సిలర్ మరియు స్థానిక నాయకుల సహకారంతో రమణమ్మకు రేషన్ కార్డు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్ఐసి కాంతారావు, జొన్నలగడ్డ రాజు, యువ సేవా సమితి సభ్యుడు మల్లెల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పథకాలపై కొత్త ఆశలు**

రేషన్ కార్డు అందుకున్న రమణమ్మ ఆనందానికి అవధులు లేకపోయాయి. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూసిన ఆ రోజు వచ్చేసరికి ఆమె కళ్లలో ఆనందబాష్పాలు వెల్లువెత్తాయి. "ఇప్పటికైనా మా పిల్లలకు ఆకలి ఉండదు" అనే ఆశతో ఆమె సంతోషం వ్యక్తం చేసింది. ఒక చిన్న పత్రం అయినా, అది ఆమె కుటుంబానికి కొత్త ఆశలను తీసుకొచ్చింది.15 ఏళ్లుగా కలగానే మిగిలిపోయిన రేషన్ కార్డును ఇప్పించినందుకు పూలమట్ల రమణ మరియు ఆమె కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ కి, సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ పాషా కి, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు కి మరియు వార్డు నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**ఇలాంటి నిరుపేద కుటుంబాలకు**

**సహాయం చేయడం మా బాధ్యత.**

ఈ సందర్భంగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు మాట్లాడుతూ, "ఇలాంటి నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం మా బాధ్యత. రేషన్ కార్డు ద్వారా ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తాను. మా వార్డులో ఎవరైనా సహాయం అవసరమైతే, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని హామీ ఇచ్చారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సంఘటన ఒక సాధారణ కార్యక్రమంగా కనిపించినప్పటికీ, దీనికి ఉన్న ప్రాముఖ్యత ఎంతో గొప్పది. ఒక రేషన్ కార్డు రావడం ద్వారా ఒక కుటుంబం ఆకలి బాధల నుంచి బయటపడే అవకాశం కలిగింది. ఇది కేవలం ఒక పత్రం కాదు---ఒక జీవితం మారే మార్గం.

**స్థానిక ప్రజలు వ్యక్తం చేసిన సంతోషం..**

వార్డు ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందించారు. "ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డు లేకపోవడంతో ఈ కుటుంబం అభివృద్ధికి దూరంగా ఉండిపోయింది. ఇప్పుడు వారికి ఒక కొత్త జీవితం మొదలవుతుంది" అని స్థానికులు అభిప్రాయపడ్డారు.సమాజంలో ఇంకా ఇలాంటి ఎన్నో కుటుంబాలు ఉన్నాయి. వారు ప్రభుత్వ పథకాల గురించి తెలియకపోవడం లేదా సరైన పత్రాలు లేకపోవడం వల్ల వెనుకబడిపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు ముందుకు వచ్చి ఇలాంటి కుటుంబాలను గుర్తించి వారికి సహాయం చేయడం అత్యంత అవసరం.మొత్తానికి, ఒక రేషన్ కార్డు ఒక కుటుంబ జీవితాన్ని ఎలా మార్చగలదో ఈ సంఘటన స్పష్టంగా చూపించింది. ఇది కేవలం రమణమ్మ కథ మాత్రమే కాదు---ఇది సమాజంలో ఇంకా వెలుగులోకి రావాల్సిన ఎన్నో కథల ప్రతిబింబం. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలంటే, వారికి అవసరమైన కనీస సదుపాయాలు అందేలా చేయడం మనందరి బాధ్యత.

# అమరావతికి చట్టబద్ధ గుర్తింపు -- సిరిపురంలో దీపహారతులతో ఘన సంబరాలు

### రాష్ట్ర అభివృద్ధికి కీలక మలుపు అంటూ టీడీపీ నాయకుల అభిప్రాయం





**ఏలేశ్వరం,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 4:-** ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతికి చట్టబద్ధమైన గుర్తింపు లభించి, పార్లమెంట్ సాక్షిగా ఆమోద ముద్ర పడటం రాష్ట్ర అభివృద్ధిలో ఒక కీలక మలుపుగా నిలిచిందని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు సిరిపురం గ్రామంలో ఘనంగా దీపహారతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి వనం మంగా శ్రీనివాస్ నాయకత్వం వహించారు. గ్రామంలోని కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులు వెలిగిస్తూ అమరావతి చట్టబద్ధతకు మద్దతుగా దీపహారతులు సమర్పించారు. గ్రామమంతా దీపాల వెలుగులతో కళకళలాడుతూ పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వనం మంగా మాట్లాడుతూ, ప్రతి రాష్ట్రానికి ఒక సమగ్ర రాజధాని అవసరమని, అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వం అమరావతిని నిర్లక్ష్యం చేసి అభివృద్ధిని అడ్డుకుందని విమర్శిస్తూ, ప్రస్తుతం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం ఐదు కోట్ల ఆంధ్రుల స్వప్నాలకు న్యాయం చేసినట్టేనని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం కోసం రైతులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలు నెరవేరే దిశగా ఈ నిర్ణయం ఒక కీలక ముందడుగని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల పెరుగుదలకు అమరావతి కేంద్రబిందువుగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.లోక్‌సభలో ఈ బిల్లుకు మద్దతు తెలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. భవిష్యత్తులో అమరావతి ప్రపంచ స్థాయి రాజధానిగా అవతరించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని నినాదాలతో హర్షం వ్యక్తం చేశారు. దీపహారతులతో గ్రామంలో ప్రత్యేక ఉత్సాహం నెలకొని కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# బీఆర్ఎస్ పార్టీలో బొల్లారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

## పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు

**పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 4 రిపోర్టర్:(జింక గణేష్):** పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని బొల్లారం డివిజన్ పరిధిలోని పోచమ్మ బస్తీకి చెందిన బొల్లారం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మొహమ్మద్ రఫీ తన అనుచరులతో కలిసి మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు సమక్షంలో మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఇంచార్జ్ వెన్నవరం ఆదర్శ రెడ్డి,పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,బొల్లారం మాజీ కౌన్సిలర్ వి.బీరప్ప యాదవ్,మాజీ ఎంపీటీసీ అరూర్ రత్నం,భాస్కర్ రెడ్డి,సింహాచలం,మొహమ్మద్ నూర్,రాంశిష్,గోపాల కృష్ణ, ఏడుకొండలు,తురాబ్ అలీ ఖాన్,నాజీమ్ అన్సారీ,ఫయాజ్ ఖాన్,రాజు,మొహమ్మద్ మోసిన్ ఖాన్,మొహమ్మద్ యాసీర్ పాల్గొన్నారు.


# వివాహా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలేనరసింహారెడ్డి



**నల్గొండ జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 04 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికీ చెందిన బోగరాజ్ క్రీ,,శే యాదమ్మ అంజయ్య ల కుమారుడు (రామ్, రాజేశ్వరి)ల దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహా మహోత్సవ కార్యక్రమంలో జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజయ్య,ఇప్ప తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య,మహేష్, అఖిల్,నాగ,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతను ఆదుకోండి.. రైతుబంధు వెంటనే విడుదల చేయాలి

## బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 4 రిపోర్టర్:(జింక గణేష్):** రాష్ట్రంలోని రైతులకు అందాల్సిన రైతుబంధు నిధులను ఎటువంటి నిబంధనలు లేకుండా ప్రతి ఎకరాకు వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. గుమ్మడిదలలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు.గతంలో కేసీఆర్ హయాంలో సకాలంలో పెట్టుబడి సాయం అందేదని గుర్తుచేస్తూ, ప్రస్తుతం నిధుల విడుదలలో నిర్లక్ష్యం వల్ల రైతులు అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, లేదంటే రైతుల తరఫున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పేర్ని నానిపై కేసు నమోదు

**మచిలీపట్నం:** మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని వెంకట్రామయ్య (నాని)పై కేసు నమోదు అయింది. పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న పోలీసు అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు, పేర్ని నానిపై కృష్ణా జిల్లా చిలకలపూడి పీఎస్లో కేసు నమోదు చేసారు. గురువారం మచిలీపట్నంలో అక్రమ నిర్మాణం కూల్చివేత ఘటనలో పోలీసులపై పేర్ని నాని అనుచిత వ్యాఖ్యలు చేసారని కేసు నమోదు చేసారు. చిలకలపూడి సీఐ పరమేశ్వరరావు, పోలీసులను పేర్ని నాని బెదరించారని కేసు నమోదు.

# నాకు డ్రగ్ నెగెటివ్ వచ్చింది: నటి హేమ

**హైదరాబాద్:** కొండాపూర్ ప్రాంతంలోని క్వాక్ ఏరీనా పబ్లో డ్రగ్స్ కలకలం రేపింది. 64 మందికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించగా, ఆరుగురికి గంజాయి పాజిటివ్, ఇద్దరికి డ్రగ్స్ టెస్ట్ పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. వారినిలో సినీ నటి హేమ కుడా వున్నారు. పబ్లో జరిగిన పార్టీలో తాను ఉన్నానని, కానీ తనకు డ్రగ్స్ టెస్టులో నెగెటివ్ వచ్చిందని ఆమె వీడియో పోస్ట్ చేసారు.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. 30 లక్షల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పటాన్ చెరువు వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 04 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 75 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 30 లక్షల 67 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన



లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ దేవానందం, జిన్నారం మండల మాజీ జెడ్పీటీసీ కోలాన్ బాల్ రెడ్డి, గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, పృథ్వీరాజ్,శంకర్ రెడ్డి, శివరాజ్,రాజు,శంకర్, ప్రమోద్ గౌడ్,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి సమస్యలపై చైర్మన్ క్షేత్రస్థాయి చర్యలు

## మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్

## టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్మల గోవర్ధన్ రెడ్డి



**పటాన్చెరు నియోజకవర్గం వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 04 రిపోర్టర్:(జింక గణేష్):** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో తాగునీటి సమస్యలపై మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ శనివారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలన నిర్వహించారు.వార్డులోని పలు కాలనీల్లో పర్యటిస్తూ నీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను స్థానిక మహిళలు, కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వేసవి కాలం నేపథ్యంలో తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు.కాలనీల్లో ఉన్న పైపులైన్ల లీకేజీలు, తక్కువ ఒత్తిడితో నీరు రావడం, సరఫరా సమయాల్లో అవ్యవస్థ వంటి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఇంటికీ నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు ఉన్నా ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించాలని సిబ్బందిని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడం మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని, క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని చైర్మన్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, ఫిర్యాదులను గౌరవంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, సారెడ్డి వెంకట్రామ్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొనగా, కాలనీ వాసులు తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.

# నేరాల నియంత్రణ. ప్రజల్లో భద్రత భావాన్ని పెంచడమే లక్ష్యం

**కడప:** నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపోదించడం కోసం ప్రతీ రోజు నైట్ పెట్రోలింగ్ విధులుకొనసాగుతున్నాయి. లాక్డ్ హౌస్ ( తాళాలు వేసిన ఇళ్లు ) వద్ద దొంగతనాలు జరగకుండా ప్రత్యేకంగా నిఘా ఉంచారు.కింది స్థాయి సిబ్బంది నుండీ ఎస్సైలు, సి.ఐ లు, డీఎస్పీల దాకా రాత్రి వేళ మరింత అప్రమత్తత తో గస్తీ విధులు, పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. బీట్ తనిఖీ అధికారులు, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించిరవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. బీట్ తనిఖీ అధికారులు తరచూ బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలుజరగకుండా పకడ్బందీగా గస్తీ విధులు నిర్వర్తించేలా చేస్తున్నారు. లాడ్జి రూమ్స్ లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలో ఉంటున్న వారి అధార్ కార్డు పరిశీలించి వారువివరాలు సేకరించారు. లాడ్జిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.?? నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేసి అనుమానాస్పద/కొత్త వ్యక్తుల యొక్క వివరాలు ఆరా తీశారు. పాతనేరస్తులు, అనుమానితులు, చెడునడత కలిగిన వారి పై నిఘాను పెడుతున్నారు. మొబైల్ చెక్ డివైస్ ద్వారా అనుమానితులను చెక్ చేస్తున్నారు. దొంగతనాలు, చట్టవ్యతిరేక /అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘాఉంచుతూ కట్టడి చేస్తున్నారు. దేవాలయాలు, ఎటిఎం కేంద్రాలు, ఇతర ముఖ్య వ్యాపార సముదాయాలు వద్ద అప్రమత్తంగా తిరుగుతూ అనుమానాస్పద వ్యక్తులను విచారించి తనిఖీ చేస్తున్నారు. రాత్రి పూటదొంగతనాలు, అల్లర్లు/గొడవలు జరగకుండా, కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై.... మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. తెల్లవారు జామున వెహికిల్‌డ్రైవర్లకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూస్తున్నారు

# నూతన మున్సిపాలిటీల అభివృద్ధికి శ్రీకారం చుట్టాలి





## అతి త్వరలో 75 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ప్రతి మున్సిపాలిటీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వండి

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## జిన్నారం మున్సిపల్ చైర్మన్ నాకీర్తి జనార్ధన్

**పటాన్ చెరువు వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 04 రాష్ట్ర బ్యూరో డా.ఏర్పుల శ్రీనివాస్):** పఠాన్ చెరువు నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీలలో అభివృద్ధిని పరుగులు పెట్టించాలని.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు రూపకల్పన చేయాలని మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఐదు మున్సిపాలిటీల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిషనర్లతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు మున్సిపాలిటీలకు 15 కోట్ల రూపాయల చొప్పున 75 కోట్ల రూపాయలు మంజూరు కావడంతో పాటు.. టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి కావచ్చిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని కోరారు. అతి త్వరలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు స్థానిక పరిశ్రమల యాజమాన్యాలు, బిల్డర్ల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వంద శాతం పన్నులు వసూలు చేయాలని కోరారు. రాష్ట్ర రాజధానికి సమీపంలో ఐదు మున్సిపాలిటీలు ఉండటం మూలంగా శాంతిభద్రతలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుతో పాటు ముఖ్య కేంద్రాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిషనర్లను ఆదేశించారు. అభివృద్ధి పనుల రూపకల్పన, నిధుల కేటాయింపులు, ఖర్చుల్లో పూర్తి పారదర్శకత అవలంబించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు జిన్నారం మున్సిపల్ కమిషనర్ నా కీర్తి జనార్ధన్, గుమ్మడిదళ్ మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, సుష్మ, ప్రమీల, సుమలత, కమిషనర్లు దశరథ్, వెంకటరామయ్య, జిన్నారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి, అజయ్ రెడ్డి, వెంకట కిషన్, వైస్ చైర్మన్లు సంధ్య గోవర్ధన్ రెడ్డి, మహేందర్ గౌడ్,హరీష్ రెడ్డి, డిఈ వెంకటరమణ, కౌన్సిలర్ అంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హర్మూజ్‌ను తెరవడానికి 35 దేశాలు ప్రయత్నాలు..

## భారత్‌కు ఆహ్వానంపై స్పందించిన కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్: ఇరాన్‌తో తాము చేస్తున్న యుద్ధానికి మద్దతు ఇవ్వడం లేదని నాటో సహా మిత్ర దేశాలపై అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ కాలుగాలిన పిల్లిలా చిందులు వేస్తున్నారు. నాటో నుంచి అమెరికా వైదొలగుతుందని ఆయన బెదిరింపులకు దిగారు. బ్రిటన్ మాత్రం ఈ యుద్ధంతో తమకు ఎలాంటి సంబంధం లేదని ఖరాఖండిగా చెప్పింది. అవసరమైతే హర్మూజ్ తెరవడానికి దౌత్య మార్గాల్లో ప్రయత్నిస్తామని ప్రకటన చేసింది. దీంతో 35 దేశాలతో సమావేశం నిర్వహిస్తుండగా.. దీనికి భారత్‌ను ఆహ్వానించింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా దాదాపు మూసివేసిన హర్మూజ్ జల సంధిని తెరిపించడానికి యూకే నాయకత్వంలోని 35 దేశాలు ఏర్పాటుచేసిన సమావేశానికి భారత్‌కు ఆహ్వానం అందినట్టు కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. ఆ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ.. గురువారం జరగబోయే సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ వర్చువల్‌గా హాజరవుతారని ఆయన తెలిపారు. ‘ హర్మూజ్ జల సంధి అంశంపై చర్చించేందుకు ఏర్పాటుచేసిన సమావేశానికి భారత్ సహా పలు దేశాలను యూకే ఆహ్వానించింది.. భారత తరఫున విదేశాంగ కార్యదర్శి హాజరవుతారు’ అని జైస్వాల్ తెలిపారు. చమురు, ఎల్పీజీ, ఎల్ఎన్జీ సహా ఇంధనం మోసుకొచ్చే నౌకల సురక్షిత ప్రయాణం కోసం ఇరాన్, ఇతర దేశాలతో మేము సంప్రదింపులు జరుపుతున్నాం.. గత కొన్ని రోజులుగా జరిపిన చర్చల ఫలితంగా భారత్‌కు చెందిన ఆరు ట్యాంకర్లు హర్మూజ్‌ను సురక్షితంగా దాటాయి.. నిరంతరం సంబంధిత పార్టీలతో సంప్రదింపులు కొనసాగిస్తున్నాం” అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు. ప్రపంచ ఇంధన సరఫరాకు హర్మూజ్ అత్యంత కీలకమైంది. దీని ద్వారానే ప్రపంచ ఐదో వంతు ఇంధనం సరఫరా అవుతుండగా.. భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం, ఎల్ఎన్జీలో 50 శాతం, ఎల్పీజీలో 80 శాతం హర్మూజ్ నుంచే వస్తుంది. ఈ జలసంధిని తిరిగి తెరవడం తన కీలక ప్రాధాన్యతలలో ఒకటని చెబుతూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం మాట మార్చారు. యూకేతో సహా అమెరికా మిత్రదేశాలను వారి చమురును వారే సమకూర్చుకోవాలని కోరారు. ఇకపై అమెరికా వారికి సహాయం చేయదని ఆయన నొక్కి చెప్పారు. అమెరికాకు అండగా నిలవని దేశాలకు.. తాము కూడా సహాయం చేయబోమని పేర్కొన్నారు. యూకే వంటి దేశాలకు రెండే మార్గాలున్నాయని ఒకటి ఇంధనం పుష్కలంగా ఉన్న తమ నుంచి ఆయిల్ కొనాలని.. రెండు ధైర్యం ఉంటే హర్మూజ్ దగ్గరకు వెళ్లి తెచ్చుకోవాలని బెదిరింపులకు దిగారు.

## మళ్లీ 3వ వారంలో పార్లమెంట్ సెషన్స్...



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల అమలును వేగవంతం చేసేందుకు ఏప్రిల్ 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించింది. 2023లో ఆమోదం పొందిన ఈ చట్టం.. కొత్త జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే అమల్లోకి వస్తుందని గతంలో పేర్కొన్నారు. అయితే, తాజా సవరణల ద్వారా ఈ నిబంధనలను సడలించి, 2029 సార్వత్రిక ఎన్నికల నాటికే 33 శాతం మహిళా కోటాను అమలు చేయాలన్నది ప్రభుత్వ ప్రధాన వ్యూహం. ఈ ప్రత్యేక సెషన్‌లో ప్రవేశపెట్టబోయే ప్రతిపాదనల్లో అత్యంత కీలకమైనది లోక్‌సభ స్థానాల పెంపు . ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 816కు పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల పెరిగిన స్థానాల్లో సుమారు 273 సీట్లను మొత్తం స్థానాల్లో మూడో వంతు మహిళలకు కేటాయించే అవకాశం ఉంటుంది. ఇలా చేయడం వల్ల ప్రస్తుతం ఉన్న పురుష ఎంపీల ప్రాతినిధ్యానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, అదనపు స్థానాల ద్వారా మహిళా రిజర్వేషన్లను అమలు చేయవచ్చని కేంద్రం భావిస్తోంది. ఇదే తరహా మార్పులను రాష్ట్ర అసెంబ్లీల్లో కూడా ప్రవేశపెట్టనున్నారు. అమలు ప్రక్రియలో ఉన్న ప్రధాన అడ్డంకిని తొలగించేందుకు ప్రభుత్వం ఒక వినూత్న మార్గాన్ని ఎంచుకుంది. కొత్త జనగణన కోసం వేచి చూడకుండా, 2011 జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు వీలుగా డీలిమిటేషన్ చట్టాన్ని సవరించనున్నారు. దీనివల్ల జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య తగ్గకుండా, అన్ని రాష్ట్రాల్లోనూ దాదాపు 50 శాతం మేర సీట్లు పెరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసం ఒక రాజ్యాంగ సవరణ బిల్లుతో పాటు సాధారణ బిల్లును కూడా సభలో ప్రవేశపెట్టనున్నారు. ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలు, సందేహాలను నివృత్తి చేసేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే పలువురు విపక్ష నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రభుత్వం ఈ హడావుడి చేస్తోందని కాంగ్రెస్ వంటి పార్టీలు విమర్శిస్తున్నప్పటికీ, మహిళా సాధికారత విషయంలో వెనక్కి తగ్గకూడదని కేంద్రం గట్టి పట్టుదలతో ఉంది. ఈ ప్రత్యేక సమావేశాలు విజయవంతమైతే, భారత పార్లమెంట్ చరిత్రలో మహిళల ప్రాతినిధ్యం అత్యున్నత స్థాయికి చేరుకోవడం ఖాయం.

### చౌదరిగూడ గ్రామంలో అత్యంత వైభవంగా

# గ్రామ దేవతల ప్రతిష్ఠాపన

**ప్రతిష్ఠాత్మకంగా రంగం భవిష్యవాణి పోతురాజుల విన్యాసం**

**రంగం భవిష్యవాణి పోతురాజుల విన్యాస కార్యక్రమం గ్రామాల సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం**

**గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో కార్యక్రమ నిర్మాణ**

**గ్రామ బొడ్రాయి ప్రతిష్ట పన గావు రంగం కార్యక్రమం అద్భుతం**

**డా.నల్లగండ్ల అశోక్ కుమార్ పటేల్ గ్రామ దేవతల ప్రతిష్ఠాపన చైర్మన్**

**మున్సిపల్ కౌన్సిలర్ కృష్ణ**



**గడ్డపోతారం మున్సిపల్ వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 04 రాష్ట్ర బ్యూరో( డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ చౌదరి గూడెం గ్రామంలో డాక్టర్ నల్లగండ్ల అశోక్ కుమార్ పటేల్, గ్రామ పెద్దలు సమిష్టి సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు చాటి చెప్పే విధంగా చౌదరి గూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, గ్రామ దేవతల ప్రతిష్టాపన వారోత్సవాల భాగంగా శుక్రవారం బొడ్రాయి, గ్రామ దేవతలను ప్రతిష్టాపన చేసి భారత సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం ఏర్పుల వారితో అత్యంత ప్రతిష్టాత్మకంగా రంగం ఎక్కించి భవిష్యవాన్ని ఆలకించడం జరిగింది, జిన్నారం గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఏర్పుల నరసింహులు, కీర్తిశేషులు ఏర్పుల రాములు, తండ్రి ఏర్పుల సత్యనారాయణ వారసులైన ఏర్పుల వినేష్, బావ ఏర్పుల మోహన్, అన్న ఏర్పుల శ్రీనివాస్, ఆశీర్వాదంతో అమ్మోరి వేషధారణతో ఎడమచేత కిన్నరతో కుడిచేత కత్తితో, కురులు విరపోసుకుని, కాలుకు గజ్జ కట్టి, గవ్వలలమాల ధరించి కురులు విరబోసుకొని, కంటానికి గవ్వల మాలతో, ముఖానికి పసుపు కుంకుమతో, చేతులకు గాజులతో, కాళ్లకు అందవేసుకొని మహిమగల అమ్మవారికి పెట్టిన నైవేద్య రతుల మధ్య అత్యంత మహిమగల కుండ చాటపై నిలుచొని డప్పు చప్పుళ్ల మధ్య గ్రామ 12 కులాల పని బాటల వారితో ఏర్పుల బైండ్ల లక్ష్మయ్య లతో పోతురాజుల దండకాల తో గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రంగం ఎక్కి భవిష్యవాణిని చెప్పడం జరిగింది, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన ప్రజలు రంగాన్ని తిలకించి ప్రత్యేకముక్కులు చెల్లించుకొని బొట్టు తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తి పరవశంలో మునిగిపోవడం జరిగింది, అదేవిధంగా పోతరాజు విన్యాసాలతో పోతరాజు ముఖానికి శరీరానికి పసుపు కుంకుమతో ప్రత్యేకంగా అలంకరించి కాలికి అందెతో నిలువెత్తు తల కురులతో భయంకరంగా వెలిగిపోయే ఆకారంతో గ్రామంలో మేకపోతులతో గావు పట్టి పోతరాజు విన్యాసాల మధ్య గ్రామం మొత్తం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజలందరూ తిలకించి ప్రజలందరూ భక్తితో మొక్కులు మొక్కడం జరిగింది, అదేవిధంగా గ్రామంలో ప్రతిష్టాత్మకంగా ఆంజనేయస్వామి విగ్రహం ప్రతిష్టాపనతో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమాలు నిర్వహించి ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ప్రత్యేక మొక్కులు మొక్కుకోవడం జరిగింది, నేటికీ గ్రామంలో పలు రకాల సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతిష్టాత్మకంగా గ్రామ అభివృద్ధికి భారత సంస్కృతి సాంప్రదాయాలకు బద్ధంగా గ్రామ దేవతలను ఏర్పాటు చేసి గ్రామం సుభిక్షంగా ఉండేవిధంగా గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని ఈ మహోన్నతమైనటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని చౌదరి గూడెం గ్రామ ప్రముఖ నాయకుడు డాక్టర్ నలగండ్ల అశోక్ కుమార్ పటేల్, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు వెల్లడించడం జరిగింది, వారం రోజులుగా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైనటువంటి కార్యక్రమాలకు పలువురు ప్రముఖ వేద పండితులు, వివిధ గ్రామాల ఏర్పుల పంబల్ల పోతురాజుల డప్పుల పెనుమడుగు రూ మాదిగల వతందారులు భక్తిశ్రద్ధలతో చౌదరిగుడా గ్రామాన్ని సుభిక్షంగా ఉండడం కోసం వారి సంప్రదాయ ప్రకారం నిర్వహించినటువంటి కార్యక్రమాలు మా గ్రామ ప్రజల్ని ఇక్కడికి విచ్చేసిన ప్రజలని అబ్బురపరిచే విధంగా కార్యక్రమాలు నిర్వహిం చినందుకు, ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి పలువురు ప్రజాప్రతినిధులకు పేరుపేరునా చౌదరి గూడెం గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు, భవిష్యత్తులో కూడా సంస్కృతి సాంప్రదాయ ప్రకారం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పండుగలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు వివిధ కులవృత్తుల పెద్దలు, చిన్న పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# భారత జాతి రత్న బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



బాబూ జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలోని భోజ్ పూరి జిల్లాలో చంద్వా గ్రామంలో ఒక పేద దళిత ఛమర్ కుటుంబంలో 1908 ఏప్రిల్ 5 న జన్మించారు. వీరి తండ్రి శోభారామ్, తల్లి బసంతిదేవి. జగ్జీవన్ రామ్ విద్యాభ్యాసం కపిలముని తివారీ పాఠశాలలో 1914 లో ప్రారంభమైంది. 1919 లో అగర్వాల్ మిడిల్ స్కూల్ లో చేరారు. పాటశాల దశలోనే వీరు తరగతి పుస్తకాలతో పాటుగా లైబ్రరీ కి వెళ్లి అనేక పుస్తకాలు చదివేవారు. 1921 లో మెట్రిక్ పూర్తిచేశారు. 1922 లో ఆరా పట్టణంలో టౌన్ స్కూల్ నందు చేరారు. చదువులో ముందుండి, కుల ప్రస్తావన లేని మెరిట్ స్కాలర్ షిప్ పొందారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో వీరు ఇంటర్ పూర్తిచేశారు. డిగ్రీ చదివే రోజుల్లో గురు రవిదాస్, దళితొద్ధరణ మహాసభల్లో పాల్గొన్నారు. వీరికి 8 వ ఏట వివాహం జరిగింది. కానీ ఒక సంవత్సర కాలంలో ఆమె మృతి చెందారు. 1927 కాన్పూర్ లో జరిగిన దళిత మహాసభలో పాల్గొని ఉపన్యసించారు. వీరి ఉపన్యాసం విన్న స్వామి సచ్చిదానంద ఎంతో ముగ్దులైనారు. 1930 లో జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్యోద్యమంలో ప్రవేశించారు. 1929 లాహోర్ అఖిల భారత సమావేశాల్లో పాల్గొని తాను హరిజన పక్షపాతినని పెద్దల ముందు ధైర్యంగా మాట్లాడారు. 1935 లో వీరికి ఇంద్రాణి దేవితో వివాహం జరిగింది. స్వాతంత్రోద్యమం కాలంలో వీరు జైలు జీవితం గడిపారు. 1940 లో కాంగ్రెస్ బీహార్ శాఖకు సెక్రెటరీ గా నియమితులై నారు. 1940 లో ఏ. ఐ. సి. సి. సభ్యులైనారు. 1935 లో బ్రిటిష్ ప్రభుత్వం కల్పించిన పాలనాధికార అవకాశాన్ని అందిపుచ్చుకుని 27 ఏళ్ల వయస్సులోనే బీహార్ శాసన మండలి సభ్యునిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి తరువాత కాలంలో కేంద్రంలో వ్యవసాయ శాఖ మంత్రిగా, ఆహార శాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా, ఉపాధి పునరావాస మంత్రిగా, రవాణా మంత్రిగా, తంతి తపాలా , రైల్వే శాఖ మంత్రిగా ఇంకా కేబినెట్ హోదాల్లో పలు పదవులు అలకంరించి ఆ పదవులకు వన్నె తెచ్చిన జగ్జీవన్ అఖండ భారత దేశానికి తొలి దళిత ఉప ప్రధాని గా నిజాయితీ, అంకితభావ, సేవా తత్పరత లను కవచాలు గా చేసుకుని ఆదర్శప్రాయుడు అయ్యారు. 1986 జూలై 6 వ తేదీన బాబూ జగ్జీవన్ రామ్ అంతిమ శ్వాస విడిచారు. పేరుకు కాంగ్రెస్ వాది అయినప్పటికీ సార్వత్రిక నాయకునిగా గణతికెక్కారు వీరు.

**డా. జె.వి.ప్రమోద్ కుమార్**

**పైడిమెట్ట, 9490833108**

# మైనార్టీలే గెలుపు డిసైడ్...

తిరువనంతపురం, ఏప్రిల్: కేరళ జనాభాలో ముస్లింలు సుమారు 26 శాతం, క్రైస్తవులు సుమారు 18 శాతం... కలిపి దాదాపు 45 శాతం పైగా ఉన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు తరచుగా హిందూ-ముస్లిం ధ్రువీకరణ చుట్టూ తిరుగుతుంటే, కేరళలో మాత్రం ఈ రెండు మైనారిటీ వర్గాల మొగ్గు ఎటువైపు ఉంటే ఆ కూటమి అధికార పీఠాన్ని అధిరోహిస్తుంది. దశాబ్దాలుగా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కు ఈ వర్గాలే కొండంత అండగా ఉంటూ వస్తున్నాయి. ముఖ్యంగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ వంటి పార్టీలు కాంగ్రెస్ కూటమిలో ఉండటం వల్ల ముస్లిం ఓట్లు గంపగుత్తగా యూడీఎఫ్‌కే పడేవి. ఉత్తర కేరళలోని మలప్పురం , వయనాడ్ జిల్లాలు మైనారిటీ రాజకీయాలకు కేంద్రబిందువులు. మలప్పురంలో ముస్లిం జనాభా అధికంగా ఉండటంతో ఇక్కడ ముస్లిం లీగ్ తిరుగులేని శక్తిగా ఎదిగింది. అలాగే వయనాడ్ వంటి చోట్ల ముస్లిం, క్రైస్తవ ఓటర్ల కలయిక అభ్యర్థుల గెలుపోటములను శాసిస్తుంది. ఈ జిల్లాల్లో మెజారిటీ స్థానాలను సాధించకుండా ఏ కూటమి కూడా తిరువనంతపురంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం అసాధ్యం. గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్ నుండి పోటీ చేయడం కూడా ఈ మైనారిటీ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని చేసిన వ్యూహమే. ప్రస్తుతం ప్రియాంకాగాంధీ వయనాడ్ ఎంపీగా ఉన్నారు. గతంలో మైనారిటీ ఓట్లు కేవలం కాంగ్రెస్ సొత్తని భావించేవారు, కానీ ఇటీవలి కాలంలో ఎల్డీఎఫ్ ఈ కోటలోకి చొచ్చుకెళ్లింది. మతతత్వ శక్తులను అడ్డుకోగల ఏకైక శక్తి కమ్యూనిస్టులేననే ప్రచారంతో ముస్లిం యువతను ఎల్డీఎఫ్ ఆకట్టుకుంది. అలాగే కేరళ కాంగ్రెస్ ఎం వంటి క్రైస్తవ ప్రాధాన్యత గల పార్టీని తమ కూటమిలోకి చేర్చుకోవడం ద్వారా మధ్య కేరళలోని క్రైస్తవ ఓటు బ్యాంకులో ఎల్డీఎఫ్ పట్టు సాధించింది. 2021లో ఎల్డీఎఫ్ వరుసగా రెండోసారి గెలవడానికి ఈ మైనారిటీ ఓట్ల చీలిక , మళ్లింపు ప్రధాన కారణం. ఒకప్పుడు కాంగ్రెస్‌కు వెన్నెముకలా ఉన్న క్రైస్తవ ఓటర్లలో ఇప్పుడు స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. చర్చిల్లో ఉన్న వివిధ వర్గాల మధ్య ఉన్న అంతర్గత సమస్యలు వారి ఓటింగ్ సరళిని ప్రభావితం చేస్తున్నాయి. జేకోబైట్ చర్చి వంటి వర్గాలు ఎల్డీఎఫ్‌కు మద్దతు తెలపడం యూడీఎఫ్‌కు గట్టి దెబ్బ. అదే సమయంలో, బీజేపీ కూడా క్రైస్తవ నాయకులతో మంతనాలు జరుపుతూ వారిని తమ వైపు తిప్పుకోవడానికి మైనారిటీల మధ్య అసమానతలు వంటి అంశాలను వాడుకుంటోంది. కేరళలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, మైనారిటీల ప్రయోజనాలను విస్మరించడం సాధ్యం కాదు. విద్యా సంస్థలు, మతపరమైన హక్కులు , సంక్షేమ పథకాల కేటాయింపులో ఈ వర్గాలకు ఇచ్చే ప్రాధాన్యతపైనే ఆయా పార్టీల మనుగడ ఆధారపడి ఉంటుంది. ముస్లిం లీగ్ వంటి పార్టీలు యూడీఎఫ్‌లో కింగ్ మేకర్లుగా వ్యవహరిస్తుంటే, ఎల్డీఎఫ్ తనదైన సోషల్ ఇంజనీరింగ్ ద్వారా మైనారిటీ మద్దతును కూడగడుతోంది.

Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU